


# విజయభాను




విశాఖపట్నం, ఆదివారం 08-04-2018 VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION సంపుటి : 41 సంచిక : 205 పేజీలు : 8 వెల : 1 రూపాయి

## ప్రత్యేక హోదాపై కేంద్రం

# దబాయిస్తోంది

- నిధులివ్వకుండా బలహీనపరుస్తోంది
- ఏ పార్టీకీ రాష్ట్ర ప్రయోజనాలు పట్టవా!?
- రాజకీయాల్లో హుందాతనం ఉండాలి
- తొందరపడి నిర్ణయం తీసుకోను
- ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు



అమరావతి: ప్రత్యేక హోదాపై కేంద్రం దబాయిస్తోందని ..ప్రజల మనోభావాలను గుర్తించడం లేదని సీఎం చంద్రబాబు అన్నారు. మోదీ మాట తప్పారనే విషయాన్ని జాతీయ స్థాయిలో వివరించానని ఆయన అఖిలపక్ష సమావేశంలో నేతలకు తెలిపారు. జాతీయ తరువాయి 2లో

# నేపాల్‌తో బంధం పటిష్టమైనది

**నేపాల్ అభివృద్ధిలో భారత్ కృషి అమోఘం**

**జల, రైల్వే మార్గాలను అభివృద్ధే లక్ష్యం**

**నేపాల్ ప్రధాని ఓలితో భారత్ ప్రధాని నరేంద్ర మోదీ**



దిల్లీ: భారత్‌తో సత్సంబంధాలకు తామెంతో ప్రాముఖ్యత ఇస్తామని నేపాల్ ప్రధాని ఓలి అన్నారు. శనివారం దిల్లీలోని హైదరాబాద్ హౌస్‌లో నేపాల్ పెట్రోలియం ప్రొడక్ట్స్ పైప్‌లైన్ ప్రారంభోత్సవంలో ప్రధాని నరేంద్రమోదీతో కలిసి పాల్గొన్నారు. అనంతరం ఇరు దేశాల ప్రధానులు జాయింట్ ప్రెస్ కాన్ఫరెన్స్‌లో మాట్లాడారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ.. నేపాల్ అభివృద్ధిలో భారత్ చేసిన కృషికి సుదీర్ఘ చరిత్ర ఉంది. భవిష్యత్‌లో ఆ దేశ అభివృద్ధికి తోడ్పాటును కొనసాగిస్తూనే ఉంటాం. నేపాల్‌తో జల, రైల్వే మార్గాలను అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ఉన్నాం. భారత్-కాఠ్‌మాండూను కలిపే విధంగా కొత్త రైల్వే లైను వేసేందుకు అంగీకరించాం. తరువాయి 2లో

# సల్మాన్‌ఖాన్‌కు షరతులతో బెయిల్

**రూ. 50 వేల పూచీకత్తు సమర్పించాలి - జోధ్‌పూర్ కోర్టు తీర్పు**



జోధ్‌పూర్: కృష్ణ జింకల కేసులో ఐదేళ్ల జైలు శిక్ష పడిన బాలీవుడ్ నటుడు సల్మాన్‌ఖాన్‌కు జోధ్‌పూర్ కోర్టు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. గత మూడు రోజులుగా సల్మాన్ జోధ్‌పూర్‌లోని కేంద్ర కారాగారంలో శిక్షననుభవిస్తున్న సంగతి తెలిసిందే. న్యాయస్థానం ఎదుట వాదనలు విన్పించిన ఆయన న్యాయవాదులు.. విచారణలో చాలా లోపాలున్నాయని కోర్టు దృష్టికి తీసుకొచ్చారు. ఘటన జరిగిన సమయంలో సల్మాన్ వద్ద ఎలాంటి మారణాయుధాలు లేవని.. కేసు దాఖలు చేసిన వారు సైతం తరువాయి 2లో

# భారత్ ఖాతాలో మరో పసిడి

**ఇప్పటి వరకు భారత్‌కు 4 స్వర్ణం, 1 కాంస్యం, 1 రజతం**




వార్త 8వ పేజీలో..

# సొంత లాభం కోసమే అఖిలపక్ష భేటీ

**స్వప్రయోజనాల కోసమే బాబు యూటర్న్ - అందుకే అఖిలపక్షానికి హాజరుకాం**

**చంద్రబాబుకు విష్ణుకుమార్ రాజు లేఖ**



అమరావతి: ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు బీజేపీ పక్ష నేత విష్ణుకుమార్‌రాజు లేఖ రాశారు. సీఎం అధ్యక్షతన శనివారం అఖిలపక్ష సమావేశం నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో అఖిలపక్షానికి తాము హాజరుకావడం లేదని విష్ణుకుమార్ రాజు లేఖలో పేర్కొన్నారు. సొంత లాభం కోసమే అఖిలపక్ష భేటీ పెట్టారన్నారు. రాజకీయ ప్రయోజనాల కోసమే చంద్రబాబు యూటర్న్ తీసుకున్నారని మండిపడ్డారు.

మొదట కేంద్రం ఇచ్చిన ప్యాకేజీకి చంద్రబాబు ఒప్పుకున్నారని గుర్తుచేశారు. తరువాయి 2లో

# కాలుష్యం నానాటికీ పెరిగిపోతోంది

**ప్రాథమిక హక్కుల కోసం పోరాడాలి - ప్రపంచ వేదికల్లో భారత్ ప్రకాశిస్తోంది**

**ఆరోగ్య దినోత్సవం సందర్భంగా పవన్‌కల్యాణ్**



హైదరాబాద్: దేశంలో కాలుష్యం నానాటికీ పెరిగిపోతోందని జనసేన అధినేత పవన్ కల్యాణ్ ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజలకు స్వచ్ఛమైన గాలి, పరిశుభ్రమైన నీరు అందట్లేదన్నారు. నేడు ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ట్విటర్‌లో పవన్ స్పందించారు. గాలి, నీరు లాంటి ప్రాథమిక హక్కుల కోసం కూడా నేటి తరం ప్రజలు పోరాడాలి అని పిలుపునిచ్చారు.

దేశం ఆర్థికంగా అభివృద్ధి చెందుతోంది. ప్రపంచ వేదికల్లో భారత్ ప్రకాశిస్తోంది. కానీ రాజకీయ అవినీతి, స్పందించని నేతల స్వభావం ఎక్కువైంది. దేశ రాజధాని నుంచే స్వచ్ఛమైన గాలి దొరకట్లేదు. ఉదాహరణకు.. పశ్చిమగోదావరి జిల్లా తుందుర్రులో ఆక్వా ఫుడ్ పార్కు ఉంది. అది స్థానికుల్లో తీవ్ర సమస్యగా తయారైంది. మాకు స్వచ్ఛమైన గాలి, పరిశుభ్రమైన నీరు పొందే హక్కు కూడా లేదా అని అక్కడి యువకులు నాతో అన్నారు. ఈ తరం ప్రజలు ప్రాథమిక హక్కుల కోసం పోరాడాలి. దాని ఫలితాలు ఎలా ఉన్నా సరే పోరాటం ఆపకూడదు. ఇదే మన దేశంలో కాలుష్యంతో విసుగెత్తిపోయిన లక్షలాది మంది అభిప్రాయం.. జై హింద్ అని పవన్‌కల్యాణ్ వరుస ట్వీట్లు చేశారు.

# దీక్షలోని ఎంపీలకు వైద్యపరీక్షలు!

- ఎంపీల ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉంది
- రామ్‌మనోహర్ లోహియా వైద్య సిబ్బంది



న్యూఢిల్లీ : ఏపీకి ప్రత్యేక హోదా సాధన కోసం ఎంపీ పదవులకు రాజీనామా చేసి.. ఢిల్లీలోని ఏపీ భవన్‌లో వైఎస్ఆర్ తరువాయి 2లో



# ప్యాకేజీనే బెటర్

- బీజేపీపై టీడీపీ బురద జల్లుతోంది
- నిధులు సద్వినియోగం చేసుకోలేదు
- బీజేపీ నేత పురందేశ్వరీ

గుంటూరు: బీజేపీ ఏ రాష్ట్రానికి అన్యాయం చేయదని, ఏపీకి హోదా కంటే ప్యాకేజీనే బెటర్ అని బీజేపీ నేత పురందేశ్వరీ అభిప్రాయం వ్యక్తం చేశారు. శనివారం ఆమె మీడియాతో మాట్లాడుతూ 2014 ఎన్నికల్లో తరువాయి 2లో




# మా పోరాటం ఆగదు

**అవిశ్వాసం ఇస్తే ఎందుకు చర్చించలేకపోయారు?**

**- తెలుగుదేశం ఎంపీల గర్జన** వార్త 2లో...




# అవిశ్వాసంలో ఓడిపోతామనే భయం

**మోదీ బీసీ కాదు.. బిగ్ క్రిమినల్ - ప్రతిపక్షాలపై ఎదురుదాడి దుర్మార్గం**

**5 కోట్ల ఆంధ్రులను అగౌరవపరిచారు - ఏపీసీసీ అధ్యక్షుడు రఘువీరా రెడ్డి**



అమరావతి: అవిశ్వాస తీర్మానం పార్లమెంట్‌లో చర్చకు రాకుండా చేసిన కేంద్రప్రభుత్వం రాజ్యాంగ ఉల్లంఘనకు పాల్పడిందని ఏపీసీసీ అధ్యక్షుడు రఘువీరా రెడ్డి విమర్శించారు. ఆయన శనివారం మీడియాతో మాట్లాడుతూ.. అవిశ్వాసంలో ఓడిపోతామనే చర్చకు రాకుండా చేశారన్నారు. ఎల్‌కే అద్వానీ లాంటి సీనియర్ నేతలు వ్యతిరేకంగా ఓటు వేస్తారనే భయం ప్రధాని మోదీకి పట్టుకుందని ఆరోపించారు. ప్రతిపక్షాలపై ఎదురుదాడి చేయడం దుర్మార్గమన్నారు. 5 కోట్ల ఆంధ్రులను కేంద్ర ప్రభుత్వం అగౌరవ పరిచిందని, దేశంలో బీజేపీని ఒంటరి చేస్తామన్నారు. మోదీ బీసీ కాదని.. బిగ్ క్రిమినల్ అని తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. కేంద్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా ఈ నెల 9 వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేస్తున్నట్టు ఆయన వెల్లడించారు.

**కాంగ్రెస్ మీ అనుబంధ సంస్థా?**

**కలియుగ కుంభకర్ణుడు చంద్రబాబు**

చంద్రబాబు నాయుడు చేతులు కాలిన తర్వాత ఆకులు పట్టుకున్నట్టు వ్యవహరిస్తున్నారని రఘువీరా రెడ్డి అన్నారు. చంద్రబాబు కలియుగ కుంభకర్ణుడన్నారు. నాలుగేళ్లు తమని అవమానించి, కేసులు పెట్టిన చంద్రబాబుకు ఇపుడు అఖిలపక్షం గుర్తొచ్చిందా .. కాంగ్రెస్ ఏమైనా మీ అనుబంధ సంస్థ అనుకుంటున్నారా చంద్రబాబు అని ప్రశ్నించారు. ఢిల్లీ పర్యటనకు వెళ్లేటపుడు అఖిలపక్షాన్ని ఎందుకు తీసుకువెళ్లలేదన్నారు. దేశ రాజధానిలో హేమాహేమీలను కలిసి వస్తారనుకున్నామని.. కానీ హేమమాలినిని కలిశారని ఎద్దేవా చేశారు.

# ప్రథమ హాస్పిటల్‌లో 'బర్న్స్ యూనిట్' ప్రారంభం



విశాఖపట్నం: వెంకోజిపాలెంలో గల ప్రథమ హాస్పిటల్ నందు 'బర్న్స్ యూనిట్'ను హెచ్‌పిసిఎల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ జిఎస్‌విఎస్‌ఎస్‌ఎస్ ప్రసాద్‌శర్మ, విశ్వేశ్వరరావు శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనుభవజ్ఞులైన వైద్య బృందం కలిగిన ప్రథమ హాస్పిటల్‌లో కాలిన గాయాలకు సత్వర మరియు మెరుగైన చికిత్స చేయుటకు అత్యాధునిక వైద్య పరికరాలతో కూడిన బర్న్స్ యూనిట్‌ను ఏర్పాటు చేసినందుకు ప్రథమ హాస్పిటల్ వర్గాన్ని అభినందించారు.

బర్న్స్ విభాగం చీఫ్ కన్సల్‌టెంట్ డాక్టర్ పి.ఆర్.కె.ప్రసాద్ మాట్లాడుతూ ప్రథమ హాస్పిటల్‌లో అనుభవజ్ఞులైన నర్సింగ్ స్టాఫ్, బర్న్స్ స్పెషలిస్ట్ ఫిజీషియన్స్, ప్లాస్టిక్ సర్జన్స్ మరియు లేటెస్ట్ టెక్నాలజీ పరికరాలతో సంపూర్ణ చికిత్స అందిస్తామని తెలిపారు.

ఛైర్‌పర్సన్ డా.ఆర్.శశిప్రభ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో చాలా హాస్పిటల్స్‌లో బర్న్స్ విభాగం అందుబాటులో లేదని, మన విశాఖపట్నంలో ప్రథమంగా పూర్తిస్థాయిలో బర్న్స్ యూనిట్‌ను ప్రథమ హాస్పిటల్‌లో ఏర్పాటు చేశామని, ఈ సేవలను ప్రజలు వినియోగిం చుకోవలసిందిగా కోరారు. మా ఆసుపత్రి నందు సిజిహెచ్‌ఎస్, ఇహెచ్‌ఎస్, ఎన్‌టిఆర్ వైద్య సేవ, డిఎంఇ, డబ్ల్యూజెఎస్, ఏఆర్, హెచ్‌పిసిఎల్ మరియు అన్ని ప్రముఖ కంపెనీల హెల్త్ ఇన్సూరెన్స్ కలవారికి క్యాష్‌లెస్ సదుపాయం కలదని అన్నారు. ఈ ప్రారంభోత్సవానికి డా.సుబ్రహ్మణ్యం, డా.అనంత్, హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### జిల్లా పోలీసుశాఖ ఆధ్వర్యంలో

## 'కార్నియా' బ్యాంకు ఏర్పాటుకు కృషి

### జిల్లా ఎస్పీ జి. పాలరాజు



విజయనగరం : పట్టణం పూల్‌బాగ్ కుసుమ హరనాథ్ క్షేత్రంలోగల ద్వారకామయి అంధుల పాఠశాల విద్యార్ధులకు జిల్లా ఎస్పీ జి. పాలరాజు శనివారం బ్రెయిలీ బోధనా పరికరాలను అందజేసారు. విజయనగరం ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ

పాలరాజు ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ అంధులకు విద్యా బోధన నేర్పేందుకు ద్వారకామాయి అంధు పాఠశాల తమ శక్తి వంచన లేకుండా కృషి చేస్తుందన్నారు. ఇతరుల నుండి ఎటువంటి నిధులను సేకరించకుండా సుమారు 50 మంది విద్యార్ధులుకు భోజన, వసతులను కల్పిస్తూ, వారికి విద్యా బోధనలు ఉచితంగా నేర్పిస్తూ, 15మంది సిబ్బందికి జీత భత్యాలను స్వంత ఖర్చులతో నిర్వహిస్తున్న మాచేపల్లి ఆషాజ్యోతి, ఆమె భర్త మాచేపల్లి రవి కుమార్‌లను జిల్లా ఎస్పీ అభినందించారు. ఈ పాఠశాలలో విద్యను అభ్యసించే విద్యార్ధులు అంధులు అయినప్పటికీ రాష్ట్ర, జాతీయ స్థాయిలో మ్యూజిక్, భరత నాట్యం వంటి లలిత కళలలో రాణించి, మామూల విద్యార్ధులతో సమానంగా రాణించడం తనను ఎంతో ఆశ్చర్యానికి గురిచేసిందన్నారు. గతంలో పోలీసులు రాగ ద్వేషాలకు అతీతంగా పని చేసావారన్నారు. కాని, నేడు మారుతున్న పరిస్థితులను బట్టి పోలీసులు కూడా రాగ ద్వేషాలతో పనిచేయాల్సి ఉందన్నారు. విజయనగరం ట్రాఫిక్ డిఎస్పీ ఎల్. రాజేశ్వరరావు మాట్లాడుతూ ట్రాఫిక్ పోలీసులు మంచి కార్యక్రమాలను చేపట్టేందుకుగాను తమవంతు కృషిగా తమ జీతాల నుండి కొంత నగదును ప్రోగు చేస్తున్నట్లుగా తెలిపారు. ఇందులో భాగంగా ద్వారకామాయి అంధుల పాఠశాల విద్యార్ధులుకు బ్రెయిలీ లిపి బోధనకు ఉపయోగపడే పరికరాలను సమకూర్చామన్నారు. అప్పటి నుండి ఎటువంటి నిధులను ఇతరుల నుండి ఎటువంటి నిధులను సేకరించకుండానే పాఠశాలను నడుపుతున్నామన్నారు. తమ పాఠశాల విద్యార్ధులకు ట్రాఫిక్ పోలీసులు అందించిన బ్రెయిలీ పరికరాలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. తమ సంస్థకు జిల్లా ఎస్పీ, ట్రాఫిక్ పోలీసులు అందించిన సహకారాన్ని మరువలేమని, కృతజ్ఞతలు తెలిపారు. 30మంది విద్యార్ధులకు బ్రెయిలీబోధనా పరికరాలను జిల్లా ఎస్పీ జి. పాలరాజు చేతుల మీదుగా అందజేసారు. అంధుల పాఠశాలకు పత్రికా మిత్రులు జయరాజ్, సుబ్బారావు, ట్రాఫిక్ ఎస్ఐ పరంజ్యోతిలు తమ వ్యక్తిగత ఆర్ధిక సహాయాన్ని ఎస్పీ చేతుల మీదుగా నిర్వాహకులకు అందజేసారు. ఈ కార్యక్రమంలో విజయనగరం ట్రాఫిక్ డిఎస్పీ ఎల్. రాజేశ్వరరావు, స్పెషల్ బ్రాంచ్ సిఐ జి. రామకృష్ణ, ట్రాఫిక్ ఎస్ఐలు సాగర్‌బాబు, వాసుదేవ్, పరంజ్యోతి, రాజు, ట్రాఫిక్ సిబ్బంది.

అంధుల పాఠశాల నిర్వాహకులు ఆషాజ్యోతి, రవికుమార్, ఇతర ట్రాఫిక్ పోలీసులు పాల్గొన్నారు.

## యువజన కాంగ్రెస్ ఎన్నికలు భారత ప్రజాస్వామ్యానికి ప్రతీక

విజయనగరం : జిల్లా పార్టీ కార్యాలయంలో యువజన కాంగ్రెస్ ఎన్నికల ప్రక్రియ ప్రశాతంగా జరిగాయి. రాష్ట్ర అధ్యక్షులు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అభ్యర్ధులకు యువజన కాంగ్రెస్ ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. విజయనగరం యువజన కాంగ్రెస్ రిటర్నింగ్ ఆఫీసర్, కేరళ కాంగ్రెస్ పార్టీ ఐటి విభాగం అధ్యక్షులు సునీల్ పేర్కొన్నారు.

ఈ సందర్భంగా సునీల్ మాట్లాడుతూ ఎఐసిసి అధ్యక్షులు రాహుల్ గాంధీ ఆలోచన మేరకు ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికల చేపట్టడం జరిగిందన్నారు. యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులుగా ఆరు మంది, ప్రధాన కార్యదర్శులుగా 19 మంది పోటీ చేస్తున్నట్లు పేర్కొన్నారు. విజయనగరం జిల్లాకు సంబంధించి జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు పదవికి కేవలం ఒక్క నామినేషన్ దాఖలు అయ్యిందని, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు సుంకరి సతీష్ కుమార్ ఒక్క నామినేషన్ మాత్రమే వేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో డివఆనర్ఓ తన్వీర్, డిసిసి అధ్యక్షులు యడ్ల ఆదిరాజు, ఎస్.శ్రీనివాసరావు, ఖలీల్, భానుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## 8 నుంచి మిస్టర్ ఆంధ్ర పోటీలు

విజయనగరం : ఈ నెల ఎనిమిదో తేదీ నుంచి శ్రీకాకుళం పట్టణంలో జరగనున్న రాష్ట్ర స్థాయి ఆంధ్రా బాడీబిల్డర్స్ పోటీలకు జిల్లా నుంచి ఎంపికైన బాడీబిల్డర్స్ పయనమయ్యారు. ఆరు కేటగిరీల్లో ఎంపికైన బాడీ బిల్డర్లను అసోసియేషన్ గౌరవాధ్యక్షులు, అధ్యక్ష, కార్యదర్శులు కె.రమేష్, రెడ్డి శంకరరావు, కోరాడ శ్రీనివాసరావు అభినందించారు.

రాష్ట్ర స్థాయి పోటీల్లో సత్తా చాటి, జాతీయ పోటీలకు ఎంపికయ్యేలా ప్రదర్శన ఇవ్వాలని వారు అభిలషించారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు ఆర్గనైజింగ్ కార్యదర్శి తోట అజరు, సహాయ కార్యదర్శి సన్నిబాబు ఆధ్వర్యాన బాడీ బిల్డర్లు బయల్దేరారు.

## కొరుకొండ పెత్తందారులను అరెస్టు చేయాలి

విజయనగరం : షెడ్యూల్ కులాలపై దాడి చేసిన కొరుకొండ పెత్తందారులను తక్షణమే అరెస్టు చేయాలని మాలమహానాడు రాష్ట్ర కార్యదర్శి లోగిశ రామకృష్ణ డిమాండ్ చేశారు. మాలమహానాడు జిల్లా కార్యాలయంలో జరిగిన విస్త ృత స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎస్సిలపై శ్రీరామనవమి నాడు పెత్తందారులు దాడి చేస్తే, నేటికీ వారిని అరెస్టు చేయకపోవడం సరికాదన్నారు. తక్షణమే వారిని అరెస్టు చేసి అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ముందుగా ఇటీవల భారత్ బంద్‌లో మ ృతిచెందిన 11 మందికి నివాళులు అర్పించారు.

సమావేశంలో వి.రమేష్, నర్సమ్మ, గుర్రమ్మ, బెంకటలక్ష్మి, చీడి రామక ృష్ణ, వి.గురువులు తదితరులు పాల్గొన్నారు.

### *8న ఐదవ తరగతికి ఉమ్మడి ప్రవేశ పరీక్ష : జిల్లా సమన్వయకర్త చంద్రావతి*

విజయనగరం : 2018-19 విద్యా సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్ ఎస్సీ, ఎస్టీ, బిసి సంక్షేమ, ఎపి గురుకుల విద్యాలయాల్లో ఐదవ తరగతిలో ప్రవేశం కొరకు ఉమ్మడి ప్రవేశ పరీక్షను ఈనెల 8న నిర్వహించనున్నట్లు ఎపిఎస్‌డబ్ల్యుఆర్‌ఇఐఎస్ జిల్లా సమన్వయకర్త బి.చంద్రావతి ఒక ప్రకటనలో తెలిపారు.

ఈపరీక్ష 8న ఆదివారం ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు జరుగుతుందని పరీక్షలకు హాజరయ్యే విద్యార్ధులు తప్పనిసరిగా హాల్‌టికెట్, నలుపు లేదా నీలం బాల్ పాయింట్ పెన్ను వెంట తీసుకొని వారికి కేటాయించిన పరీక్షా కేంద్రాలలో హాజరు కావాలన్నారు. అదే విధంగా పరీక్షకు 30 నిమిషాలు ముందుగా హాజరు కావాలన్నారు.

### 832 మందికి

## ఉచిత వైద్య పరీక్షలు

విశాఖపట్నం: రాజ్యసభ సభ్యులు డాక్టర్ టి.సుబ్బరామిరెడ్డి సేవా పీఠం ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన సంచార వైద్య శాలల ద్వారా 832 మందికి ఉచిత వైద్యసేవలందించారు. నగరంలోని ముస్లిం తాటిచెట్లపాలెం, కోటవీధి, కన్వేయర్ బెల్టు, శివాజీపాలెం, కాగితాల వారి వీధి, సంతోష్‌నగర్, గణపతినగర్, రజకుల కాలనీ, సీతానగర్, గాజువాక, నీలాపువీధి, ఆనందపురం మండలం లోని నీలకుండీలు జంక్షన్, మిందివానిపాలెంలో సంచార వైద్యశాలలు ఏర్పాటు చేశారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.

### ఈనెల 12న

## మోటార్ బైక్ వేలం

సబ్బవరం: మండల కేంద్రంలోని ప్రొహిబిషన్&ఎక్సైజ్ స్టేషన్‌లో ఈనెల 12న ఉదయం 10గంటలకు హీరో హోండా బైక్ వేలం వేయబడునని ప్రొహిబిషన్‌కు సబ్బవరం ఎక్సైజ్ స్టేషన్ సిఐ బి.నరసింహమూర్తి ఒక ప్రకటనలో శనివారం విలేకర్లకు తెలిపారు. ఈ బహిరంగ వేలం గాజువాక ప్రొహిబిషన్‌కు ఎక్సైజ్ సూపరిండెంట్ నిర్ణయించారన్నారు. కావున వాహనము ఈనెల 12న ఉదయం 10 గంటలకు ప్రొహిబిషన్ ఎక్సైజ్ స్టేషన్ సబ్బవరం నందు వేలం వేయబడును. ఈ అవకాశాన్ని వేలం పాటదారులు వినియోగించుకోవాలని ఆయన కోరారు. ఏమైన సందేహాలు వున్న యెడల సబ్బవరం ఎక్సైజ్ స్టేషన్‌ను సంప్రదించాలని అన్నారు.

### గిరిజన ప్రజలకు

## త్రాగనీరు రహదారి సౌకర్యం కల్పించాలి

అనంతగిరి : మండలంలోని భీంపోలు పంచాయతీ గుడ్డు మామిడి, నేరేడువలస, పాడూరు గ్రామాలకు మంచినీరులేక చాలా ఇబ్బందులు పడుచున్నామని మా గ్రామాలకు రహదారి సౌకర్యం లేక చాలా బాధపడుచున్నామని మా గ్రామాలకు త్రాగునీరు లేక కిలోమీటరు దూరంవెళ్లి కలుషితమైన నీరు త్రాగి మలేరియా టైఫాయిడ్ జ్వరాలతో బాధపడుచున్నామని గుడ్డుమామిడి గ్రామస్తులు సోమెల ఎర్రయ్య, సన్యాసి గంగ మ్మ లక్ష్మి తెలిపారు. ఇప్పటికైనా అధికారులు గుర్తించి మా గిరిజన ప్రజలకు త్రాగనీరు రహదారి సౌకర్యం కల్పించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు.

## భీమిలి మహిళా పాలిటెక్నిక్ కళాశాలలో నీటి ఎద్దడి

భీమునిపట్నం : భీమిలి లో ఉన్న ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాలలో నీటి ఎద్దడి సుమారు ఐదు నెలల నుంచి సమస్య ఉత్పన్నవ ంయిన్నప్పటికి నేటి వరకూ కళశాల యజమాన్యం చొరవ చూపకపోవడంతో విద్యార్థినుల పరిస్థితి దయనీయం గా వున్నది.కళాశాలలో విద్యనభ్యసించే విద్యార్థినులకు కళాశాల సమీపంలోనే వసతి గృహం వున్న విద్యార్థినుల బాగస్వామ్యం తో నడుస్తున్న ఈ వసతి గృహం లో ఉత్తరాంధ్ర జిల్లాల నుంచి సుమారు మూడు వందల మంది విద్యార్థినులు ఇక్కడే వుండి విద్యను అభ్యసిస్తున్నారు.

అయితే వసతి గృహం కు సంబందించిన మోటర్ మరామత్తుకు గురి కావడం తో పాటు భూగర్భ జలాలు తగ్గాయని సాకు తో అర్థ రాత్రి మోటర్ వేయడంతో నిద్రను కూడా మరచి బకెట్ ల తో లైన్ లు కట్టే వాళ్ళమని అలాగే చదువులను ప్రక్కన పెట్టి నీటి కోసం కాపు కాయాల్సి వచ్చేదని . ఒకోసారి విద్యార్థినులు స్థానాలు చేయడానికి కూడా ఇబ్బంది పడేవారమని తెలిపారు.వెంటనే యాజమాన్యం నీటి సమస్యలు రాకుండా చర్యలు తీసుకోవాలని విద్యార్థినిలు కోరారు.

## *16 న జిల్లా స్థాయి బాలల నాటిక పోటీలు*

విజయనగరం : జిల్లా స్థాయి బాలల నాటిక పోటీలు ఈనెల 16న నిర్వహించనున్నట్లు తెలుగు భాషా సేవాసంఘం ఉపకార్యదర్శి మంది నర్సింగరావు తెలిపారు. తెలుగుభాషా సేవాసంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఏడాదిలో నెలకొక స్కూలులో పిల్లలకు జిల్లా స్థాయిలో బాలల నాటిక పోటీలు నిర్వహిస్తామన్నారు. లంక వీధిలో గల ఎంజెబి ప్రైమరీ స్కూల్‌లో 16తేదీ ఉదయం 8.30 గంటల నుంచి 11.30 గంటలు వరకు నాటిక పోటీలు ఉంటాయన్నారు. పరిషత్ ప్రధాన కార్యదర్శి అర్‌బి రామానాయుడు మాట్లాడుతూ ఈ పోటీల్లో నచ్చిన అంశంపై 5 నిముషాలనుంచి 10 నిముషాల వరకు ప్రదర్శించ వచ్చునన్నారు. పోటీలకు ఒకటో తరగతి నుండి ఐదోతరగతి వరకు పిల్లలు పాల్గొనవచ్చునని తెలిపారు. మరికొన్ని వివరాలకు 9490010500 అనే ఫోన్ నెంబరులో సంప్రదించాలని కోరారు. సమావేశంలో బి.రమేష్, డి.శాంతి, అనురాధ తదితరులు పాల్గొన్నారు.

**మొదటి పేజీ తరువాయి**

## సల్మాన్‌ఖాన్‌కు షరతులతో బెయిల్

సల్మాన్ వద్ద మారణాయుధాలున్నాయనిగానీ.. జింకలను అతడే చంపాడని గానీ నిరూపించలేకపోయారని వాదించారు. కేసులోని సాక్షుల వాంగ్మూలాలను విశ్వసించలేమని పేర్కొన్నారు. ఇరు పక్షాల వాదనలు విన్న న్యాయమూర్తి షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేశారు. రూ.50వేల పూచీకత్తు సమర్పించాలని ఆదేశించారు. శనివారం రాత్రి 7 గంటలకల్లా సల్మాన్ జైలు నుంచి బయటికొస్తారని ఆయన న్యాయవాదులు మీడియాతో చెప్పారు.

కృష్ణజింకలను వేటాడిన కేసులో ఈనెల 5న జోధ్‌పూర్ న్యాయస్థానం తీర్పు వెలువరించిన సంగతి తెలిసిందే. ఈకేసులో సల్మాన్‌ను దోషిగా పేర్కొంటూ ఐదు సంవత్సరాల జైలు శిక్ష విధించింది. సైఫ్ అలీఖాన్, టబు, నీలమ్, సోనాలి బింద్రే సహా మరో నిందితుడిని నిర్దోషులుగా ప్రకటిస్తూ వారికి విముక్తి ప్రసాదించింది.

## సొంత లాభం కోసమే అఖిలపక్ష భేటీ

ఇపుడు ఏపీకి కేంద్రం, ప్రధాని మోదీ అన్యాయం చేశారనడం సరికాదన్నారు. టీడీపీ ఎంపీల ధర్నాలు, సైకిల్ ర్యాలీలు చవకబారు ప్రచారమన్నారు. మరోవైపు ఏపీ ప్రభుత్వాన్ని కాగ్ కడిగేసిందని, చేతకాని ప్రభుత్వం ఇంకా ఎందుకు పాలన సాగిస్తోందని ప్రశ్నించారు. కేంద్ర నిధులతోనే రాష్ట్ర ప్రభుత్వం నడుస్తోందని స్పష్టం చేశారు. రాయలసీమకు రెండో రాజధాని ప్రకటించాలని ఆయన లేఖలో పేర్కొన్నారు.

## నేపాల్‌తో బంధం పటిష్ఠమైనది

ఇరు దేశాలకు ప్రయోజనకరమైన పలు ప్రాజెక్టుల అభివృద్ధి గురించి విస్తృతంగా చర్చలు జరిపాం. సరిహద్దులో భద్రత విషయంలోనూ ఒకరికొకరం సహకరించుకుంటాం అని తెలిపారు.

## దీక్షలోని ఎంపీలకు వైద్యపరీక్షలు!

కాంగ్రెస్ పార్టీ ఎంపీలు చేపట్టిన ఆమరణ నిరాహార దీక్ష రెండో రోజుకు చేరుకుంది. వైఎస్‌ఆర్‌సీపీ ఎంపీలు మేకపాటి రాజమోహన్‌రెడ్డి, వైవీ సుబ్బారెడ్డి, వరప్రసాద్, మిథున్‌రెడ్డి, వైఎస్ అవినాశ్ రెడ్డి దీక్ష కొనసాగిస్తున్నారు. కొంత అస్వస్థతకు గురైనా లెక్కచేయకుండా మేకపాటి రాజమోహన్‌రెడ్డి మొక్కవోని సంకల్పంతో దీక్షను కొనసాగిస్తున్నారు. ఈ నేపథ్యంలో దీక్షలో ఉన్న ఎంపీలను రామ్‌మనోహర్ లోహియా ఆస్పత్రి వైద్యులు శనివారం పరీక్షించారు. వారికి వైద్యపరీక్షలు నిర్వహించారు. ఎంపీల ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని, వారి ఆరోగ్యం గురించి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని వైద్యులు తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా కోసం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన పిలుపుమేరకు ఆ పార్టీ ఎంపీలు శుక్రవారం తమ పదవులకు రాజీనామా చేసి.. వెంటనే ఆమరణ నిరాహార దీక్షకు దిగిన సంగతి తెలిసిందే.

## ప్యాకేజీనే బెటర్

ఇచ్చిన ప్రతీ హామీని అమలు చేసి తీరుతామన్నారు. రాష్ట్రంలో బీజేపీపై టీడీపీ బురద చల్లే ప్రయత్నం చేస్తోందని ఆమె విమర్శించారు. భూగర్భ డ్రైనేజీకి ఇచ్చిన నిధులను సద్వినియోగం చేసుకోలేదని, ఏపీలో ఎవరు ఏంటో ప్రజలు బేరిజు వేసుకుంటారని పురందేశ్వరి పేర్కొన్నారు.

## ప్రత్యేక హోదాపై కేంద్రం దబాయిస్తోంది

స్థాయిలో బీజేపీ తప్ప అందరూ మనకు అనుకూలంగా ఉన్నారని చెప్పారు. మూడు ప్రధాన పార్టీలు అఖిలపక్ష సమావేశానికి రాలేదన్నారు. వాళ్లు రాష్ట్ర ప్రయోజనాలకోసం ఆలోచించడం లేదని చెప్పారు. ఏపీలో బీజేపీ బలపడాలనుకుంటోందని, నిధులు ఇవ్వకుండా టీడీపీని బలహీనపరచాలని చూస్తున్నారని వ్యాఖ్యానించారు. నకిలీ యూసీలు ఇచ్చామనే నీచమైన ప్రచారానికి దిగారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఢిల్లీలో తన ప్రసంగంతో అమిత్‌షా, జగన్ ప్రసంగాలను పోల్చి చూడండని అన్నారు. బావిలో పడి చావాలనే మాటలు దురదృష్టకమన్నారు. తనను తిట్టిన ప్రతిపక్షనేతను జగన్మోహన్‌రెడ్డి గారూ అనే మాట్లాడుతానని చెప్పారు. రాజకీయాల్లో హుందాతనం ఉండాలని సూచించారు.

మోదీ రాజకీయాలలో తనకంటే జూనియర్ అని గుర్తు చేశారు. ప్రధాని పదవిలో ఉన్నారని ఆయనకు ఇవ్వాల్సిన గౌరవం ఇచ్చామన్నారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం మోదీని సార్ సార్ అని పిలిచానని చెప్పారు. మోదీ ధోరణి తెలుసుకున్నాకే ఎన్డీఏ నుంచి బయటికి వచ్చామని తెలిపారు. తను తొందరపడి ఏదీ చేయలేదని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.

దిల్లీలోనే అందరూ ఉండాలి.. ఎంపీలకు చంద్రబాబు ఆదేశం

ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పార్టీ ఎంపీలతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. తాజా రాజకీయ పరిణామాలపై నేతలతో చర్చించారు. ఎంపీలను దిల్లీలోనే ఉండాలని ఆదేశించారు. తదుపరి కార్యాచరణను మధ్యాహ్నం తర్వాత ఖరారు చేయనున్నట్లు చెప్పారు. రెండు, మూడు రోజులు దిల్లీలోనే ఉండాలని నేతలకు సూచించారు.

తెలుగుదేశం ఎంపీలు శుక్రవారం లోక్‌సభలో, స్పీకర్ కార్యాలయంలో ఆరుగంటలకు పైగా ప్రత్యేక హోదా, విభజన అంశాల అమలు అంశంపై ఆందోళన చేపట్టారు. గత 12 రోజులుగా తామిచ్చిన అవిశ్వాస నోటీసులపై చర్చ చేపట్టకుండా సభను నిరవధిక వాయిదావేసిన స్పీకర్ సుమిత్రా మహాజన్ తీరును నిరశించారు. తొలుత లోక్‌సభలో, తర్వాత స్పీకర్ ఛాంబర్ వద్ద ధర్నాకు దిగారు. చివరకు ఎంపీలను మార్షల్స్ బలవంతంగా బయటికి లాక్కెళ్లారు.

ప్రారంభమైన అఖిలపక్షం సమావేశంలో

పాల్గొనని వైసీపీ, బీజేపీ, జనసేన, వామపక్ష పార్టీలు

ప్రత్యేకహోదా విషయంలో కేంద్ర ప్రభుత్వంపై పోరాటానికి అంటూ ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చిన అఖిలపక్ష సమావేశానికి పూర్తి విరుద్ధ స్పందన వ్యక్తం అవుతోంది. ప్రధాన పార్టీలన్నీ ఈ సమావేశానికి మొహం చాటేశాయి. అటు ప్రధాన ప్రతిపక్షం వైఎస్సార్ కాంగ్రెస్, ఇటు భారతీయ జనతా పార్టీ, కాంగ్రెస్ పార్టీ, కమ్యూనిస్టు పార్టీలు, జనసేన.. ఈ పార్టీలన్నీ అఖిలపక్ష సమావేశానికి హాజరు కాలేదు. హాజరు కాము.. అని ఈ పార్టీలన్నీ స్పష్టం చేయవడం విశేషం. ప్రత్యేకహోదా విషయంలో చంద్రబాబు వైఖరిని తాము నమ్మమని అంటోంది వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ. హోదా విషయంలో ఇప్పటి వరకూ చంద్రబాబు నాయుడు అనేక సార్లు యూటర్న్ తీసుకున్నారని.. ఇప్పుడు ఆయన నాయకత్వంలో హోదా పోరాటం ఏమిటి? అని వైసీపీ ప్రశ్నిస్తోంది.

బిజెపి స్పందన..

ఇక బాబు హోదా విషయంలో అనేక మార్లు మాట మార్చారు.. అంటోంది భారతీయ జనతా పార్టీ. హోదా వద్దని చంద్రబాబే అన్నారని, హోదా అంటే జైలుకు పంపిస్తా అని కూడా బాబు హెచ్చరించారని.. ఇప్పుడు ఆయన మళ్లీ మాట మార్చారని అని అన్నారు భారతీయ జనతా పార్టీ నేతలు. అఖిలపక్ష సమావేశానికి రాకపోవడం గురించి వారు ఈ విధంగా వివరణ ఇచ్చారు.

వామపక్షాల ఉద్దేశ్యం..

ఇక కమ్యూనిస్టు పార్టీలు కూడా దాదాపు ఇలానే మాట్లాడాయి. అఖిలపక్ష సమావేశానికి అవి హాజరు కాలేదు. ఇక అఖిలపక్ష సమావేశం ఏనాడో నిర్వహించాల్సింది, ఇప్పుడు ఉపయోగం లేదని జనసేన అధినేత పవన్ ఇది వరకే స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ కూడా ఈ సారి అఖిలపక్ష సమావేశానికి రాలేదు. ఈ కార్యక్రమంలో లోక్‌సత్తా, ఏఐఎఫ్‌బీ, ఆర్‌ఎస్పీ, ఉత్తరాంధ్ర చర్చావేదిక ప్రత్యేకహోదా సాధన సమితి ప్రతినిధులు చలసాని శ్రీనివాస్, శివాజీ, ఏపీఎన్‌జీవో అధ్యక్షుడు అశోక్‌బాబు, ఇతర ఉద్యోగ సంఘాల నేతలు, ఏపీ విద్యుత్ కార్మికసంఘం, వివిధ విద్యార్థి సంఘం నేతలు తదితరులు పాల్గొన్నారు.

## మా పోరాటం ఆగదు




న్యూదిల్లీ: భాజపా జాతీయాధ్యక్షుడు అమిత్ షా ఎంపీలను కించపరుస్తూ వ్యాఖ్యానించడం చాలా బాధాకరమని తెలుగుదేశం ఎంపీలు చెప్పారు. ఆయన వ్యాఖ్యలు చూస్తుంటే తమకు చాలా బాధ కలుగుతోందన్నారు. విభజన హామీలు నెరవేర్చాలంటూ నెల రోజులుగా తాము ఆందోళన చేశామని.. కేంద్ర ప్రభుత్వంపై తీవ్రమైన ఒత్తిడి తీసుకొచ్చామని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ హక్కులను కాపాడేవరకూ తమ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.

అవిశ్వాస తీర్మానం ఇస్తే ఎందుకు చర్చించలేకపోయారని స్పీకర్ సుమిత్రా మహాజన్‌ను ప్రశ్నించినట్లు వారు వెల్లడించారు. ప్రజలను తప్పుదోవ పట్టించేలా వైకాపా అధినేత జగన్ మాట్లాడుతున్నారని... భాజపాతో లాలూచీ పడి వైకాపా కుమ్మక్కు రాజకీయాలు చేస్తోందని మండి పడ్డారు. ముఖ్యమంత్రి చంద్రబాబును విమర్శించే నైతిక హక్కు జగన్‌కు లేదంటూ తెదేపా ఎంపీలు వ్యాఖ్యానించారు.

# గీతంలో నర్సింగ్ విద్యార్థినుల ర్యాలీ



సాగర్‌నగర్ : ప్రపంచ ఆరోగ్య దినోత్సవ సందర్భంగా గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఇనిస్టిట్యూట్ ఆఫ్ నర్సింగ్ విద్యార్థినుల ఆధ్వర్యంలో శనివారం ఆరోగ్య ర్యాలీని నిర్వహించారు.అలాగే విద్యార్థినులకు వివిధ అంశాలపై వ్యాసరచన, వకృత్వ పోటీలరు నిర్వహించారు. ఈ సందర్భంగా గీతం స్కూల్ ఆఫ్ నర్సింగ్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కనకలక్ష్మి మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి ఆరోగ్యం అత్యవసరమని దీనికి నర్సింగ్ విద్యార్థినులు ప్రజలలో అవగాహన తేవాలన్నారు.

ఆరోగ్యవంతమైన పరిసరాలతో పాటు పోషకాహర విలువను గుర్తించాలన్నారు. ఈ సందర్భంగా జిమ్‌సర్ ఆసపత్రిలో రోగులకు పళ్ళును పంపణీ చేశారు.

# ఎమ్‌పిఎమ్ ట్రస్టు వైద్య శిబిరాలకు విశేష స్పందన

## - 5 వేల మందికి ఉచత వైద్యం - 27 మందికి కంటి ఆపరేషన్లు



సాగర్‌నగర్ : రాష్ట్ర శాసన మండలి సభ్యుడు డాక్టర్ ఎమ్.వి.వి.ఎస్. మూర్తి ఛైర్మన్‌గా వ్యవహరిస్తున్న ఎమ్.పి.ఎమ్. ట్రస్టు నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిభిరాలకు విశేష స్పందన లభిస్తోంది. ట్రస్టు ఆద్వర్యంలో ఇప్పటి వరకు నగరంలోని రాంనగర్, ఎవిఎన్ కళాశాల, కూర్మన్న పాలెం,గాజువాక, డాబాగార్డెన్స్, తాటిచెట్లుపాలెం, లక్ష్మిటాకీస్, ఓల్డ్ ఐటిఐ జంక్షన్ వద్ద నిర్వహించిన ఉచత వైద్య శభిరాలను 5వేల మంది స్థానిక ప్రజలు వైద్య సేవలను పొందారని ట్రస్టు నిర్వాహకులు తెలిపారు. వీరిలో ఆత్యదిక శాతం మంది దంత పరీక్షలు, నేత్ర పరీక్షలు, చేయించుకోగా మిగిలినవారికి కీళ్ల సంభంద సమస్యలు, వినికిడి సమస్యలు గుర్తించామని తెలిపారు.వైద్య శిభిరాలకు హజరైన వారిలో 27 మందికి జిమ్‌సర్ ఆసుపత్రిలో ఉచిత నేత్ర శస్త్ర చికిత్సలు చేశారని, మిగిలిన వారికి త్వరలో ఉచితంగా కంటి అద్దాలు అందజేస్తామన్నారు.

ఎన్‌టిఆర్ సేవా సమితి ట్రస్టుతో కలసి శనివారం ఓల్డ్ ఐటిఐ జంక్షన్ దగ్గర ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహిం చారు. స్థానిక కంచరపాలెం సమీపంలోని 41వ వార్డు ఓల్డ్ ఐటిఐ జంక్షన్ సమీపంలో ఎన్‌టిఆర్ విగ్రహం వద్ద జరిగిన ఈ ఉచిత వైద్య



శిబిరానికి పెద్ద ఎత్తున ప్రజలు హజరయ్యారు.ఈ ఉచిత వైద్య శిబిరాల ద్వారా ప్రజలు తమ ఆరోగ్య పరిస్థితిని తెలుసుకునే వీలు కలుగుతుందని, సకాలంలో వైద్యం పొందడానికి అవకాశం ఉంటుందని ట్రస్ట్ నిర్వాహకులు తెలిపారు. అన్ని వర్గాల ప్రజలకు కార్పొరేట్ వైద్యాన్ని ఉచితంగా అందించడమే లక్ష్యంగా ఎమ్‌పిఎమ్ ట్రస్టు ఉచిత వైద్య శిబిరాల నిర్వహణపై దృష్టి నిలిపిందన్నారు. కలుషిత వాతావరణం కారణంగా కంటి సమస్యలతో పాటు వివిధ రకాల రోగాలతో సతమతమవుతున్న స్థానికులు ఈ వైద్య సేవలు పొందాలన్నారు. ఈ సందర్భంగా రోగులకు ఉచితంగా మందులను పంపిణీ చేశారు.

గీతం దంత వైద్య కళాశాల ఆసుపత్రి, జిమ్‌సర్ ఆసుపత్రి వైద్య నిపుణులు, సిబ్బంది వైద్య శిబిరాలలో పాల్గొన్నారు. కాగా శనివారం జరిగిన వైద్య శిభిరాల ద్వారా 200 మందికి దంత పరీక్షలు, 150 మందికి కంటి వైద్య పరీక్షలు, 100 మంది స్త్రీ సంబంధిత పరీక్షలు, 150 మంది సాధారణ పరీక్షలు నిర్వహించినట్లు ట్రస్ట్ నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు పెంటకోట త్రినాధ రావు,పెంటకోట వరలక్ష్మి, కె.కార్తిక్, పి.అజేయ్, జి.నర్సింగ్‌రావు, పి.అప్పలరాజు, ట్రస్ట్ నిర్వాహకులు, శంకరావు, దేవారెడ్డి, పి.వి.రామారెడ్డి, పాండు, తదితరులు పాల్గొన్నారు.

# విభాగ ప్రతిష్టను ఇనుమడింపచేయండి



ఆంధ్రవిశ్వవిద్యాలయంః అర్థశాస్త్ర విభాగం విద్యార్థులు తమ విభాగ ప్రగతిని ఇనుమడింపజేసే విధంగా నడచుకోవాలని ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.ఉమా మహేశ్వర రావు అన్నారు. శనివారం ఉదయం విభాగలో నిర్వహించిన ఫేర్‌వెల్ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. అనంతరం మాట్లాడుతూ విశ్లేషణాత్మక ఆలోచన విధానం విద్యార్థులు కలిగి ఉండాలన్నారు. అర్థశాస్త్ర విభాగం నిపుణులకు అపార అవకాశాలు ఉన్నాయన్నారు. ప్రతీ విద్యార్థి నిత్యం తరగతులకు హాజరవుతూ విజ్ఞాన సముపార్జన చేయాలని సూచించారు. అర్థశాస్త్ర విభాగం ఎందరో నిపుణులను అందించిందన్నారు.

పాలక మండలి సభ్యులు ఆచార్య ఎం.ప్రసాద రావు మాట్లాడుతూ విద్యార్థులు వర్సిటీలో నేర్చుకున్న అంశాలను నిత్య జీవితంలో అణ్వయిస్తూ పనిచేయాలన్నారు. కార్యక్రమంలో విభాగాధిపతి ఆచార్య డి.పుల్లారావు తదితరులు పాల్గొన్నారు.

# దీక్ష విరమించిన తైనాల విజయకుమార్




విశాఖపట్నం :ఆంధ్రాయూనివర్శిటీలో దీక్ష చేస్తున్న వై.యస్.ఆర్ విద్యార్థి విభాగం నాయకులు వై.యస్.ఆర్ కాంగ్రెస్‌పార్టీ విశాఖ పార్లమెంటరీ అధ్యక్షులు తైనాల విజయకుమార్ గారు దీక్షను విరమింపజేశారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ప్రత్యేక హోదాకోసం అలుపెరగని పోరాటాలు నిర్వహించాలని విద్యార్థులు తలచుకుంటే ప్రభుత్వాలు కూలిపోతాయని అన్నారు. విద్యార్థులు తలచుకుంటే ఏమైనా సాధించగలరని అన్నారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.కాంతారావు, రాష్ట్ర కార్యదర్శులు టి.సురేష్‌కుమార్, బి.మోహన్‌బాబు, కుమారస్వామి, కళ్యాణ్, సాయిక్రిష్ణ, సతీష్, క్రాంతి, నిషేక్, చిన్నబాబు, కార్తీక్, శ్రీకాంత్, మణి, వంశీ, బాలాజీ, మరియు అధిక సంఖ్యలో విద్యార్థులో పాల్గొన్నారు.

# విశాఖ పోర్టు భూములు ప్రైవేట్ వారికివ్వొద్దు

## సిపిఐ (ఎం) డిమాండ్



విశాఖపట్నంః విశాఖ పోర్టు ట్రస్ట్ భూములను ఐటి ఇతర వ్యాపార, వాణిజ్య సంస్థలకు లీజుపేర ధారాదత్తం చేయడాన్ని భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) గ్రేటర్ విశాఖ నగర కమిటీ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నదని ఆ పార్టీ కార్యదర్శి గంగారావు డిమాండ్ చేశారు. తక్షణమే విశాఖ పోర్టు ప్రయోజనాలకు నష్టదాయకమైన లీజు చర్యలు ఉపసంహరించాలని డిమాండ్ చేసున్నామని ఒక ప్రకటనలో కోరారు. పిపిపి, లీజుల పేర పోర్టుభూములను కారుచౌకగా తెలుగుదేశం, బిజెపి నాయకుల బినామీ సంస్థలకు కట్టబెట్టాలని ప్రయత్నం చేస్తున్నారని, ఇది ప్రజల ఆస్తులను లూఠీ చేయడమే అవుతుందన్నారు. ఐటి మంత్రి నారా లోకేష్ దీనికి ప్రధాన సూత్రధారిగా వ్యవహరిస్తున్నారు. విశాఖ పోర్టు ఛైర్మన్ మీద వత్తిడి తీసుకొచ్చి సాలిగ్రాంపురం వద్ద గల పోర్టు క్వార్టర్స్‌ను సొంత ఆస్తులుగా మార్చుకోవడానికి చంద్రబాబు ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నదని ఆరోపించారు.

మేజర్ పోర్టు ట్రస్ట్ చట్టం ప్రకారం పోర్టు స్థలాలను పోర్టు అనుబంధ కార్యకలాపాలకే వినియోగించాలి తప్ప ఇతర కార్యకలాపాలకు కేటాయించకూడదనే నిబంధనను గుర్తు చేసుకోవాలని అన్నారు.

ఈ నిబంధనలను కూడా ఉల్లంఘిస్తున్నారన్నారు. ఇదంతా రాజకీయ దోపిడిగా అభివర్ణించారు.

# సామాజిక ప్రగతిలో నిపుణుల భాగస్వామ్యం కీలకం

## ఎయు రిజిస్ట్రార్ ఆచార్య ఉమామహేశ్వరరావు




ఆంధ్ర విశ్వవిద్యాలయం : సామాజికి ప్రగతిలో నిపుణుల భాగస్వామ్యం ఎంతో కీలకం అని ఆంధ్రా యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య వి.ఉమామహేశ్వరరావు తెలిపారు. ఆంధ్రా యూనివర్సిటీలోని ఐఏఎస్ఇ విభాగం ఆధ్వర్యంలో విభిన్న ప్రతిభావంతుల చట్టంపై నిర్వహిస్తున్న రెండు రోజుల జాతీయ సదస్సు ముగింపు శనివారం వర్సిటీలోని ప్లాటినం జూబ్లీ అతిథి గృహంలో నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథిగా వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య ఉమామహేశ్వరరావు పాల్గొని ప్రసంగించారు. పరిశ్రమలు సామాజిక ప్రగతిలో భాగం స్వామ్యం అవడం ద్వారా పేద ప్రజల సర్వతోముఖాభివృద్ధికి కృషిచేసినట్టు అవుతుందన్నారు. ఇటీవల కాలంలో స్పెషల్ ఎడ్యుకేషన్ కోర్సు పరిధి మరింత విస్తృతం అయిందని చెప్పారు. నిపుణులైన విద్యావంతుల ద్వారా సమాజాన్ని ప్రగతిపథంలో నడిపించవచ్చన్నారు. దేశ ప్రగతిలో సామాజిక శాస్త్రవేత్తల పాత్ర ఎంతో ప్రశంసనీయం అన్నారు. మథర్ థెరిస్సా, హెలెన్‌కిల్లర్ తదితరుల సేవలు నేడు ప్రపంచ దేశాలు ఆదర్శంగా తీసుకుంటున్నాయని గుర్తుచేశారు. ఆధునిక విద్యా వ్యవస్థలో మెరుగైన సమాజ నిర్మాణంలో తల్లిదండ్రుల పాత్ర క్రియాశీలమన్నారు. తల్లిదండ్రుల మనస్థత్వాల్లో మార్పు వస్తేనే విద్యావ్యవస్థ మరింత ప్రగతి పథంలో పయనిస్తుందని చెప్పారు. పోటీ ప్రపంచంలో తట్టుకోవాలంటే విద్యార్థులకు దృఢమైన ఆత్మవిశ్వాసం ఎంతో అవసరం అని, ఉపాధ్యాయులు దీన్ని మరింత మెరుగుపరిస్తేనే ఆశించిన ఫలితాలు ఉంటాయన్నారు. దివీస్‌లేబొరేటర్ జనరల్‌మేనేజర్ (హెచ్‌ఆర్ ) ఎంఎస్‌ఎన్.రావు గౌరవ అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఇటీవల కాలంలో పరిశ్రమలు మరింత బాధ్యతాయుతంగా మెలుగుతున్నాయని, ఆయా పరిశ్రమల లాభాల్లో కొంత మొత్తం సామాజిక వికాసానికి ఉపయోగించడం శుభపరిణామం అన్నారు. దివీస్ కంపెనీ సిఎస్ఆర్ నిధులు ఖర్చుచేయడంలో ముందు వరుసలో ఉందన్నారు. నిపుణులైన ఉద్యోగులను తయారు చేసి, సామాజిక ప్రగతిలో తమ వంతు భాగస్వాములు అవుతున్నట్టు పేర్కొన్నారు. నిప్‌మెడ్ డిప్యూటీ రిజిస్ట్రార్ ఆచార్య శంకర్‌నారాయణ మాట్లాడుతూ స్పెషల్ ఎడ్యుకేషన్ పరిధి మరింత విస్తృతం అవుతోందన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు మరిన్ని నిధులు కేటాయిస్తే ఆశించిన ఫలితాలు ఉంటాయని చెప్పారు.

ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ పైడి చిన్నారావు మాట్లాడుతూ పరిశ్రమల్లో పనిచేస్తూ విభిన్న ప్రతిభావంతులు అయితే ప్రభుత్వ పరంగా అవసరమైన సంక్షేమ చర్యలు తీసుకుంటున్నట్టు చెప్పారు. పరిశ్రమల్లో భద్రతకు అధిక ప్రాధాన్యత ఇస్తూ కార్మికుల సంక్షేమాన్ని కాంక్షిస్తున్నట్టు చెప్పారు. ఐఏఎస్ఇ ప్రిన్సిపాల్ ఆచార్య ఆర్.రంగనాథన్ మాట్లాడుతూ రెండు రోజుల సదస్సు ద్వారా నిపుణులైన అధ్యాపకులను తయారు చేసి సమాజానికి తమ వంతు అమూల్యమైన సేవలు అందించే విధంగా తయారు చేస్తున్నట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో విశాఖ సిటీ సిసిఎస్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కూన దుర్గాప్రసాదరావు, ఎస్ఇఆర్‌టి ఆచార్యులు ఐజిహెచ్‌ఎన్.ప్రసాద్, విద్యావిభాగం అధిపతి ఆచార్య గార లచ్చన్న, ఎయు చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కెఎస్‌ఎన్. మూర్తి, డాక్టర్ మదన్ మోహన్, పరిశోధకులు, ప్రతినిధులు పాల్గొన్నారు. అనంతరం అతిథులను దుశ్శాలువా కప్పి ఘనంగా సత్కరించారు.

# ప్రభావవంతమైన మాధ్యమంగా ఆకాశవాణి

## ఘనంగా ప్రాంతీయ వార్త విభాగం తొలి వార్షికోత్సవం




విశాఖపట్నం : ప్రభావ వంతమైన మాధ్యమంగా ఆకాశవాణి ప్రాంతీయ వార్త విభాగం నిలుస్తోందని విశాఖ పార్లమెంట్ సభ్యులు కంభంపాటి హరి బాబు అన్నారు. శనివారం సాయంత్రం ఆకాశవాణిలో నిర్వహించిన ప్రాంతీయ వార్త విభాగం ప్రథమ వార్షికోత్సవానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్రానికి సంబంధించిన 30కి పైగా సంస్థలు విశాఖలో ఏర్పాటు చేయడానికి కృషిజరుగుతోందన్నారు. విశాఖలో ప్రాంతీయ వార్త విభాగం ఏర్పాటు కావడం మంచి పరిణామమన్నారు. దీని ద్వారా రాష్ట్రంలోని 13 జిల్లాలకు అవసరమైన సమాచారం వార్తల రూపంలో ప్రసారం చేయడం సాధ్యపడుతోందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలైన ఆకాశవాణి నుంచి తుఫానుకు సంబంధించిన ఖచ్చితమైన సమాచారాన్ని తెలుసుకోవడం జరుగుతోందన్నారు. పిఐబి వంటి పలు సంస్థలను విశాఖలో స్థాపించే దిశగా ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. ఇప్పటికే సిజిహెచ్‌ఎస్‌ను విశాఖలో ఏర్పాటు చేయడం జరిగిందని గుర్తు చేశారు.

ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.ఉమ మహేశ్వర రావు మాట్లాడుతూ ప్రతీ వ్యక్తికి చిన్నతనం నుంచి ఆకాశవాణితో అనుబంధం ఉంటుందన్నారు. గ్రామాలలో రేడియో ప్రసారాలు నిత్యం వినిపిస్తుంటాయన్నారు. దేశంలోని అధిక శాతం ప్రజలకు సులభంగా సమాచారాన్ని అందించే వ్యవస్థగా ఆకాశవాణి నిలుస్తోందన్నారు. అందరికీ ఉపయుక్తమైన వార్తలను ప్రాంతీయ వార్తా విభాగం ప్రాచుర్యం సాధించిందన్నారు.

జర్నలిజం విభాగాధిపతి డాక్టర్ చల్లా రామకృష్ణ మాట్లాడుతూ శ్రమను మరిపించే శక్తి ఆకాశవాణికి ఉందన్నారు. మంచి ఉన్నతికి అందుకోవాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు. ప్రాంతీయ వార్తా విభాగం ప్రజల ఆదరణ చూరగొందన్నారు.

ఆకాశవాణి సూపరిండెంట్ ఇంజనీర్ రామకృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ నూతన ట్రాన్స్‌మీటర్ ఫలితంగా మరింత స్పష్టతతో కూడినప్రసారాలు అందించడం సాధ్యపడుతోందన్నారు. డిజిటల్ దిశగాపూర్తిస్థాయిలో తీర్చిదిద్దామన్నారు. ఆకాశ వాణికి వన్నెతెచ్చే విధంగా ప్రాంతీయ వార్తా విభాగం నిలుస్తోందన్నారు.

ప్రాంతీయ వార్త విభాగం సంచాలకులు మేడపాటి శ్రీనివాస మహేష్ మాట్లాడుతూ ఐదు దశాబ్దాల ఆకాంక్ష సాకారం అయిందన్నారు. నేటి ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్యా నాయుడు, విశాఖ పార్లమెంట్ సభ్యులు కె.హరిబాబుల కృషి ఫలితంగా ప్రాంతీయ వార్త విభాగం ఏర్పాటు సాధ్యపడిందన్నారు. కార్యక్రమంలో ఆకాశవాణి సిబ్బంది, ఆర్ఎన్‌యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ హరిబాబు కేక్ కట్‌చేసి వార్షికోత్సవాన్ని అభినందనలు తెలిపారు.

# ఆటల వలన శరీర ధారుఢ్యం కలుగుతుంది

## ఎస్ఐ ప్రభాకరరెడ్డి



టోర్నమెంట్‌ను ప్రారంభించిన ఎస్ఐ ప్రభాకరరెడ్డి

సబ్బవరం: ఆటల వలన శరీర ధారుడ్యము, మానసిక ప్రశాంతత కలుగుతుందని సబ్బవరం ఎస్ఐ ప్రభాకరరెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రానికి అతి చేరువలో ఉన్న సాయినగర్ కాలనీలో శివాంజనేయ 14వవార్షికోత్సవం సంద ర్భంగా జిల్లాస్థాయి వాలీబాల్ టోర్నమెంటును శనివారం ఎస్ఐ ప్రభాకర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ విద్యా ర్థులకు ఆటల పోటీలు వలన శరీర ధారుడ్యం, మానసిక ప్రశాంతత కలుగుతుందని పేర్కొ న్నారు. తమ శక్తి సామర్ధ్యాలు కూడా తెలిసి వస్తుందన్నారు. విద్యార్థులు చదువులలో కాకుండా ఆటలలో కూడా శక్తి సామర్ధ్యాలను చూపించాలన్నారు. మన జిల్లాలోనే కాకుండా మన రాష్ట్రం, దేశ, అతర్జాతీయ పోటీలలో పాల్గొని మన రాష్ట్రానికి, మన జిల్లాకి, మన మండలానికి మంచిపేరు ప్రఖ్యాతులు తీసుకు రావాలని విద్యార్థులను కోరారు. ఈ కార్య క్రమంలో వార్డు మెంబర్లు కర్రిబాబు, అక్కు బాబు, గ్రామపెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## 10న ఉచిత హోమియో వైద్యశిబిరం

విజయనగరం:హోమియో వైద్య పితామహుడు హానిమాన్ జయంతిని పురస్కరించుకుని ఉడాకాలనీ ఫేజ్-2లో గల షిర్డీసాయిబాబా దేవాలయంలో డాక్టర్ గాడిప్రసాద్‌చే ఉచిత వైద్యశిబిరం ఏర్పాటు చేస్తారు.

**ఈస్ట్ కోస్ట్ రైల్వే**

టెండరు ప్రకటన సంఖ్య. eT-East-WAT-05-2018, తేదీ: 06.04.2018

**పని పేరు:** వాల్తేరు డివిజన్ నందు పలాస-విశాఖపట్నం-దువ్వాడ, Ex. తెరువలి (కి.మీ 327/2)-విజయనగరం నుండి RV లైను కొత్తవలస-కిరండుల్ (KK) లైను, కోరాపుట్-సింగపూర్ రోడ్ (KR) లైను, నౌపడ-గుణుపూర్ (NG) లైను, బొబ్బిలి-సాలూరు (BS) లైను మరియు MYD/విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ సైడింగ్ యార్డు లైన్లు పైన UAV (డ్రోన్) ఉపయోగించి ఆర్థోఫోటో/ఫోటోగ్రామెట్రీ సర్వే.

**సుమారు పని విలువ:** ₹ 49,81,500/-, బయానా: ₹ 99,630/-. టెండరు డాక్యుమెంట్ ఖరీదు: ₹ 3,540/-. పని పూర్తి చేయు కాలం: 08 (ఎనిమిది) నెలలు.

**టెండరు ముగింపు తేదీ మరియు సమయం:** 02.05.2018 న 1330 గంటలకు.

ఇందుకు సంబంధించి మాన్యువల్ ఆఫర్లు ఇ-టెండర్లకు సంబంధించి పోస్టు / కొరియర్ / ఫ్యాక్స్ లేదా స్వయంగా తమ సంస్థ లెటర్ హెడ్స్ పైన, సకాలంలో అందుతున్న పంపినప్పటికీ అంగీకరించబడవు. అట్టి అన్ని మాన్యువల్ ఆఫర్లు చెల్లుబాటు కానివిగా పరిగణించబడతాయి మరియు ఎలాంటి పరిశీలన లేకుండానే తిరస్కరించబడతాయి.

సూచన: విశ్వసనీయ టెండరుదారులు ఈ టెండరుకు సంబంధించి పలైన మార్పులు / సవరణలు కోసం టెండరు ముగింపు తేదీకి 10 (పది) రోజుల ముందుగా ఈ టెండరును మరొకసారి చూడవలసినదిగా సలహానీయటమైనది.

పై ఇ-టెండరుకు సంబంధించిన పూర్తి సమాచారం ఇ-టెండరు డాక్యుమెంట్లతో పాటు http://www.ireps.gov.in వెబ్‌సైట్ నందు లభిస్తాయి.

డివిజనల్ రైల్వే మేనేజర్ (ఇంజనీరింగ్) వాల్తేరు

PR-19/J/18-19

# విజయభాను

## సంపాదకీయం

## సల్మాన్‌కు బెయిల్

కృష్ణ జింకలను వేటాడిన కేసులో ప్రముఖ నటుడు సల్మాన్ ఖాన్‌కు ఎట్టకేలకు న్యాయస్థానం ఐదేండ్ల జైలు శిక్షతో పాటు, పదివేల రూపాయల జరిమానా విధించింది. కేసు విచారణ కొలిక్కి రావడానికి రెండు దశాబ్దాల సుదీర్ఘకాలం పట్టింది. ఇప్పటికీ సల్మాన్ ఖాన్ పైన్యాయస్థానానికి వెళ్లవచ్చు కనుక ఇంకా ఎంతకాలం పడుతుందో తెలువదు. ఆయన బెయిల్‌పై విచారణ శనివారానికి వాయిదా పడ్డది. జింకలను వేటాడుతున్నప్పుడు ఆయన వెంట ఉన్న మరో నలుగురు నటులు కేసు నుంచి విముక్తి పొందగలిగారు. చట్టం ముందు అందరూ సమానమే అయినప్పటికీ, ఒక ప్రముఖుడిని న్యాయస్థానం ముందు నిలబెట్టి, సాక్ష్యాధారాలు చూపి, రుజువు చేయడం సాధారణ విషయం కాదు. ఇందిరా గాంధీ హయాంలో, 1972లోనే వన్యమృగ సంరక్షణకు కఠిన చట్టం వచ్చింది. వన్యమృగాల వేట చట్ట విరుద్ధమైంది. అభయారణ్యాలలోకి అడుగు పెట్టడం కూడా నేరమే. అయినప్పటికీ కొన్ని ముఠాలు అక్రమ రవాణా లక్ష్యంగా పనిచేయడం వల్ల వన్యప్రాణులు అంతరించిపోయే ప్రమాదం ఏర్పడ్డది. కొందరు సంపన్న కుటుంబాలవారు వినోదం కోసం వేటాడటం సాగుతూనే ఉన్నది. సల్మాన్‌ఖాన్ కూడా ఆయన మిత్రబృందంతో ఎటువంటి సంకోచం లేకుండా వేటకు వెళ్ళాడు. సల్మాన్‌ఖాన్ బృందం తెలిసి చేసినా, తెలువక చేసినా జింకలను వేటాడటం మాత్రం నేరమే. ప్రాబల్యం గల పెద్ద మనుషులు కొత్తచోటికి వెళ్లినప్పుడు, స్థానిక ప్రజల, పరిస్థితుల గురించి పట్టించుకోరు. ఈ పట్టింపులేనితనమే ముందువెనుక ఆలోచించకుండా జింకలను వేటాడి, స్థానికుల ఆగ్రహానికి గురయ్యేలా చేసింది. సల్మాన్ ఖాన్ దేశవ్యాప్తంగానే కాదు, ప్రపంచవ్యాప్తంగా అభిమానులున్న నటుడు. ఆయన నటనా కౌశలాన్ని ఆరాధించడంలో తప్పు లేదు. కానీ సంపన్నులంతా తమ విలాసాల కోసం ప్రకృతి విధ్వంసానికి సంకోచించని ఈ కాలంలో, చెట్లను జీవులను కాపాడటానికి అనుక్షణం పాటుపడుతున్న బిష్ణోయి తెగ ప్రజలు నిజమైన హీరోలు. కృష్ణ జింకలను పవిత్రంగా భావించే ఈ తెగ యువకులు తుపాకీ కాల్పుల శబ్దం వినగానే అప్రమత్తమై, సల్మాన్ ఖాన్ వాహనం వెంట పడి వివరాలు సేకరించి, ఫిర్యాదు చేయడమే కాకుండా, ఈ కేసు నీరుగారిపోకుండా దృఢంగా నిలబడ్డారు. 23 ఏండ్ల కింద ఏర్పడిన బిష్ణోయి టైగర్ ఫోర్స్ చురుగ్గా ఉంటూ వేటగాళ్ళపై వందలాది కేసులను నమోదు చేయించింది. ఈ ఎడారి ప్రాంత గ్రామాల వారు ఎండకాలం జింకల దాహార్తి తీర్చడానికి ప్రత్యేకించి కయ్యలు తవ్వి, నీటితో నింపుతున్నా రు. దీనిని బట్టి బిష్ణోయి తెగ వారు ఎంతగా వన్యప్రాణులను పరిరక్షించు కుంటున్నారో తెలుస్తున్నది. ప్రభుత్వం ఎన్ని చట్టాలు చేసినప్పటికీ, ప్రజలు పట్టించుకున్నప్పుడే వన్య ప్రాణుల సంరక్షణ కానీ, పర్యావరణ పరిరక్షణ కానీ సాధ్య పడుతుంది అనడానికి బిష్ణోయి తెగ పడుతున్న ఆరాటమే ఉదాహరణ. ప్రకృతి విధ్వంసానికి పాల్పడకుండా సామరస్య జీవనం సాగించాలన్న 15-16వ శతాబ్దపు గురు జంభేశ్వర్ బోధనలు ఈ బిష్ణోయి తెగకు స్ఫూర్తిదాయకం. ఆయన బోధించిన 29 మూల సూత్రాలలో ఎనిమిది జీవ వైవిధ్య పరిరక్షణకు సంబంధించినవే కావడం విశేషం. పశ్చిమ రాజస్థాన్ థార్ ఎడారి ప్రాంతంలో బిష్ణోయి తెగవారు చెట్లను కాపాడుకోవడానికి చేసిన ప్రాణత్యాగం నేటి పర్యావరణ ఉద్యమానికి స్ఫూర్తిదాయకం. ఎడారి ప్రాంతంలో, ప్రతికూల శీతోష్ణస్థితుల్లో కూడా తట్టుకుని నిలిచేదిగా జమ్మి చెట్టుకు పేరున్నది. కరువుకాలంలోనూ ఆహారంగా, పశు గ్రాసంగా, ఔషధిగా, నీడనిచ్చేదిగా ఈ చెట్టును ప్రజలు భక్తితో పూజిస్తారు. ఈ చెట్టు వేర్లు లోతుకు వెళ్లి నీరు తీసుకుంటాయి కనుక, పంటలకు నష్టం వాటిల్లదు. ఈ చెట్టుకు భూమిని సారవంతం చేసే లక్షణం కూడా ఉన్నది. 1730లో జోధ్‌పూర్ రాజు రాజభవన నిర్మాణం కోసం సున్నం కాగబెట్టడానికి జమ్మి చెట్లను కొట్టిస్తున్నప్పుడు బిష్ణోయి తెగకు చెందిన అమృతాదేవి అడ్డుపడ్డది. తలను అడ్డుపెట్టయినా చెట్టును కాపాడుకోవాలంటూ, రాజు సిబ్బందిని నివారించడానికి చెట్టును కౌగిలించుకున్నది. అమృతాదేవి, ఆమె ముగ్గురు కుమార్తెల తలలు తెగిపడిన తరువాత కూడా బిష్ణోయి తెగ ప్రజలు వచ్చి చెట్లను కౌగిలించుకుంటూ బలిదానాలు చేస్తూనే ఉన్నారు. ఈ విషయం తెలిసిన రాజు చెట్లను నరికివేయించడం ఆపేలోగా 363 మంది ప్రాణత్యాగం చేశారు. ఇప్పటికీ ఈ ఆదివాసీ తెగవారు చెట్లను, వన్యప్రాణులను నాగరికుల నుంచి కాపాడు తున్నారు. ప్రపంచమంతా వాతావరణ మార్పు దుష్ఫలితాలను అనుభవిస్తున్నది. చెట్లను పెంచడం అన్నిదేశాలలో ఒక పెద్ద కార్యక్రమంగా ముందుకు వచ్చింది.

## ఉపాధ్యాయలోకానికి ఆదర్శం శ్యామ్ సేవలు

రావులపాలె : ఒక సామాన్య ఉపాధ్యాయుడిగా పని చేస్తూ సమాజ చైతన్యమే ప్రధాన లక్ష్యంగా నిరంతరం కృషి చేస్తూ తన కళ ద్వారా మన నియోజక వర్గానికి ప్రపంచ ఖ్యాతిని తీసుకొస్తూ దిగ్విజయంగా మలేషియా పర్యటనను ముగించుకుని వచ్చిన చింతా శ్యామ్ కుమార్ ప్రస్తుత ఉపాధ్యాయ లోకానికి ఆదర్వంగా నిలుస్తారని స్థానిక బాలుర హైస్కూల్‌లో ప్రధానోపాధ్యాయులు సుబ్బరాజు అధ్యక్షతన జరిగిన శ్యామ్ అభినందన సత్కార సభలో ముఖ్య అతిధిగా రావులపాలెం గ్రామ విద్యా అభివృద్ధి కమిటీ అధ్యక్షులు పోతంశెట్టి కనికిరెడ్డి పాల్గొని అన్నారు. అనంతరం గ్రామ పెద్దలు శ్యాంను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో జెడ్.పి.టి.సి సాకా ప్రసన్న కుమార్, పాఠశాల విద్యాకమిటీ చైర్మన్ సందం సత్యనారాయణ, సి.ఆర్.సి అధ్యక్షుడు కనికిరెడ్డి, పడాల రామకృష్ణారెడ్డి, గొలుగూరి ఆదిరెడిడ, గొలుగూరి సత్యనారాయణ రెడ్డి, కర్రి శ్రీనివాసరెడ్డి, పడాల సూర్య చంద్రారెడ్డి, మల్లిడి గోపాల్ రెడ్డి, ఉపాధ్యాయునీఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఎపికి ప్రత్యేక హెూదా కల్పించాలని ముస్లింలు నిరసన



రావులపాలెం : ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హెూదా ప్రకటించడంతో పాటు విభజన హామీలన్నీ అమలు చేయాలని ఎమ్.హెచ్.పి.ఎస్ డిమాండ్ చేసింది. శనివారం రావులపాలెం, తహశీల్దారు కార్యాలయం వద్ద జిల్లా అధ్యక్షులు షేక్ అజహర్ ఆధ్వర్యంలో ముస్లింలు కళ్లకు గంతలు కట్టుకొని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్.హెచ్.పి.ఎస్ రాష్ట్ర అధ్యక్షులు షేక్ ఖాజావలి మాట్లాడుతూ ఎన్నికలకు ముందు ఆంధ్రప్రదేశ్‌కు 10 సంవత్సరాల పాటు ప్రత్యేక హెూదా ఇస్తామని నరేంద్రమోడి అన్నారని, హామీ నిలబెట్టుకోకుండా రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం తీరని అన్యాయం చేసిందని అన్నారు. పార్లమెంట్‌లో అవిశ్వాస తీర్మానాన్ని ఎదుర్కొనే దమ్ము లేక పార్లమెంట్‌ను నిరవధికంగా వాయిదా వేయడం సిగ్గుచేటని ఆయన అన్నారు.

రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హాజీ ముహమ్మద్ ఫారూఖ్ షుబ్లీ మాట్లాడుతూ రాజకీయ పార్టీలు తమ స్వప్రయోజనాల కోసం ప్రత్యేక హెూదా ఉద్యమాన్ని నిర్వహిస్తున్నాయి. అని అన్ని రాజకీయ పార్టీలు అన్ని ప్రజా సంఘాలు ఉమ్మడిగా ఉద్యమిస్తేనే కేంద్రం దిగి వస్తుందని ఆయన అన్నారు. ఇప్పటికైనా కేంద్రం ప్రత్యేక హెూదాను ఇవ్వకుంటే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు షేక్ బాబావలి మాట్లాడుతూ చంద్రబాబు చంద్రబాబు నాయుడు గారు ప్రత్యేక హెూదా ఉద్యమాన్ని చేపట్టడం హర్షణీయమని అన్నారు. రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులు షేక్ నాగుల్ మీరా మాట్లాడుతూ వైఎస్సార్సీపీ లోక్‌సభ సభ్యులు రాజీనామాలు చేసి ఆమరణ నిరాహార దీక్షకు దిగడం హర్షణీయమని టీడీపి ఎంపీలు కూడా రాజీనామాలు చేయాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో అడ్వకేట్ కరీముద్దిన్, షేక్ మస్తాన్ గౌస్, జాకీర్, సులేమాన్ తదితరులు పాల్గొన్నారు.

## హెూదాకు మద్దత్తుగా వైకాపా రిలే దీక్షలు



రావులపాలెం: ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హెూదా సాధన కోసం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్‌పిలు డిల్లీలో చేపట్టిన ఆమరణ నిరాహార దీక్షకు సంఘీభావం తెలుపుతూ రావులపాలెంలో ఒక్కరోజు రిలే నిరాహార దీక్షలు ప్రారంభించారు. శనివారం కొత్తపేట శాసన సభ్యులు చిర్ల జగ్గిరెడ్డి పిలుపు మేరకు స్థానిక కొత్తపేట నియోజకవర్గం రావులపాలెం వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద రిలే నిరాహార దీక్షలు ప్రారంభించారు. జిల్లా ఎస్సీ సెల్ నాయకులు అప్పల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించిన రిలే నిరాహార దీక్షలు పులగుర్త రామారావు, హెచ్.వి రామపండు, మస్తాన్ మీరావల్లి, దంగేటి మాణిక్యాల రావు, అత్తిలి సుగుణ రాజు, కొండేటి సువర్ణ రాజు, పాటి అన్నవరం, బి.శ్రీనివాస్, కాపునేని సత్తిపండు, బండి సత్యనారాయణ, ఊనపరెడ్డి చంటి, దంగేటి ప్రకాశం, భూపతిరాజు సత్యనారాయణ రాజు, పట్టా సత్యానందం, పమ్మి సంపదరావులతో పాటు మొత్తం 60 మంది ఈ రిలే దీక్షలో పాల్గొన్నారు. వీరికి రాష్ట్ర వై.ఎస్.ఆర్ పార్టీ సంయుక్త కార్యదర్శి గొల్లపల్లి డేవిడ్ రాజు, రాష్ట్ర కార్యదర్శి కర్రి నాగిరెడ్డి, కొల్లి నిర్మలా కుమారి, అప్పారి విజయకుమార్, బొక్కా వెంకట లక్ష్మి, తమ్మన శ్రీను, మార్గాన గంగాధర్, బండారు రాజ, మల్లిడి లావణ్య రామిరెడ్డి, కముజు సత్యనారాయణలు పార్టీ కండువా కప్పి రిలే నిరాహార దీక్షను ప్రారంభించారు. ఈ సందర్భంగా గొల్లపల్లి మాట్లాడుతూ రాష్ట్రానికి జరిగిన అన్యాయానికి తమ పార్టీ ప్రజల వద్దకు తీసుకువెళు తుందన్నారు. హెూదా సాధనకు ఎన్ని పోరాటాలైనా చేయటానికి సిద్ధంగా ఉన్నామన్నారు. అలాగే జెడ్.పి.టి.సి ప్రతిపక్ష నేత సాకా ప్రశన్న కుమార్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ప్రత్యే హెూదాపై ద్వంద్వ వైఖరితో ప్రజలను మోసం చేస్తుందని ఆంధ్రాకు ప్రత్యేక హెూదా ఇవ్వాల్సిందే అని తక్షణమే టి.డి.పి ఎమ్.పిలు రాజీనామాలు చేసి కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్.పి.టి.సి సభ్యులు కొండేపూడి రామకృష్ణ, జవ్వాది రవిబాబు, బొక్కా ప్రసాదు, ఏడిచర్ల రత్నరాజు, ఎన్.లక్ష్మిపతి, గంధం పెదకాపు, అధిక సంఖ్యలో పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## రావులపాలెంలో ప్రత్యేక హెూదాపై టిడిపి బైక్ ర్యాలీ

రావులపాలెం: ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హెూదా ఇచ్చి తీరాలని కేంద్ర ప్రభుత్వం నిరంకుశ దోరణి విడనాడాలని మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో రావులపాలెంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. శుక్రవారం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గుత్తుల పట్టాభిరామారావు ఆధ్వర్యంలో చేయతలపెట్టిన బైక్ ర్యాలీలో భాగంగా తొలుత పార్టీ కార్యాలయం వద్కఉ చేరుకుని పార్టీ పతాకాన్ని ఆవిష్కరించి బైక్ ర్యాలీ ప్రారంభించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు నడుమ ప్రారంభం అయిన ర్యాలీ పురవీధుల్లో నినాదాలు చేసుకుంటూ జాతీయ రహదారి మీదుగా జయశ్రీ ఆసుపత్రి వరకు అక్కడి నుండి కోనసీమ ముఖద్వారం కళావెంకటరావు జంక్షన్‌కు చేరుకున్నారు. అనంతరం పార్టీ శ్రేణులతో మానవహారంగా ఏర్పడి నినాదాలు చేశారు. ఈ సందర్భంగా పార్టీ అధ్యక్షులు గుత్తుల మాట్లాడుతూ కేంద్రప్రభుత్వదిచ్చిన మాట నిలబెట్టుకోలేదని ఆంధ్రప్రదేశ్‌ను చిన్నచూపు చూస్తుందని తెలుగుదేశం పార్టీ ఎమ్.పి లు అవిశ్వాసానికి నోటీసులు ఇచ్చిన చర్చకు రాకుండా బి.జె.పి ప్రభుత్వం భయపడుతున్నదని ప్రత్యేక హెూదాతో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి సంక్షేమం సాధ్యమని హెూదా ఇచ్చే వరకూ పోరాటం ఆపేది లేదన్నారు. ఈ కార్యక్రమంలో కుడిపూడి శ్రీను, ఎస్ జనార్ధనరాజు, జక్కంపూడి వెంకటస్వామి, మైగాపుల గురవయ్యనాయుడు, సిద్దిరెడ్డి శ్రీను, కొవ్వూరి జగన్నాధరెడ్డి, ఎ.ఎమ్.సి డైరక్టర్ కోనాల వెంకట్రావు, ఎన్ వీరవెంకట సత్యనారాయణ, కాసురెడ్డి, గాధి క్రిష్టాఫర్, కేతా శ్రీను, అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.1

## 10 రోజులు నైపుణ్యతపై శిక్షణ



విజయనగరం : ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్-సిమెన్స్ వారి ఆధ్వర్యంలో ఎపి బాలయోగి గురుకులం నెల్లిమర్ల విద్యార్ధులకు పదిరోజులపాటు నైపుణ్య శిక్షణ శిబిరం స్థానిక ఎంవిజిఆర్ కాలేజీలో గల నైపుణ్య శిక్షణ కేంద్రంలో జరిగింది. ఈ శిక్షణలో భాగంగా కంప్యూటర్ ఫండమెంట్స్,ఎలక్ట్రిక్ హెూమ్ నందు శిక్షణ ఇచ్చారు. ఈశిక్షణలో భాగంగా విద్యార్ధులకు హౌస్ వైరింగ్, ఎంఎస్ వర్డ్, ఎంఎస్ ఆఫీస్ సంబంధిత శిక్షణ ఇచ్చారు.

అనంతరం ఎలక్ట్రికల్ హెూమ్ సంబంధిత హెండ్‌బుక్స్‌ని పంపిణీ చేశారు.

## చొప్పెల్ల పిహెచ్‌సి అభివృద్ధికి రూ. 1.75 లక్షలు



ఆలమూరు :- మండల పరిధిలోని చొప్పెల్ల ప్రాధమిక ఆరోగ్య కేంద్రంలో పలు ప్రాధాన్యతలు గల అభివృద్ధి పనులకు రూ. 1.75 లక్షలు నిధులు హెచ్చించినట్లు ఎంపిడిఓ నాతి బుజ్జి తెలిపారు. శనివారం పిహెచ్‌సి కార్యాలయంలో అభివృద్ధి కమిటీ ఛైర్మన్ ఆకుల రామకృష్ణ అధ్యక్షతన హెచ్.డి.ఎస్. సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రోగులకు అవసరమైన సౌకర్యాలకు 1.75 లక్షలు హెచ్.డి.ఎస్. నిధులు ఖర్చు పెట్టడానికి ఆమోదించారు. అలాగే హాస్పటల్ లోపల సిమెంటు రోడ్డు నిర్మాణానికి అవసరమైన రూ.3 లక్షలు నిధులు ఓ.ఎన్.జి.సి.ని కోరుతూ సమావేశం తీర్మానించింది. సమావేశానికి ముందుగా శనివారం ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకుని గ్రామ ప్రధాన వీధులలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అభివృద్ధి కమిటీ డైరెక్టర్ అన్నందేవుల త్రిమూర్తులు, వైద్యాధికారి డా॥ సుమలత, సూపర్‌వైజర్ ప్రసాద్, ఎ.ఎన్.ఎమ్ లు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రైతుకు నీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలి - ఎమ్మెల్యే చిర్ల



ఆలమూరు :- ప్రస్తుతం దాళ్వాసాగు చివరిదశలో వున్నందున రైతుకు నీటి ఎద్దడి లేకుండా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని కొత్తపేట ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి అన్నారు. మండల పరిధి జొన్నాడలోని నీటి ఎద్దడికి గురైన వరిచేలను ఆయన పరిశీలించారు. కాలువ చేరువలో వున్న చేలకు కూడా నీరు అందడం లేదని దీనితో పంటలు ఎండిపోయే ప్రమాదం వుందని స్థానిక రైతులు ఈ సందర్భంగా ఎమ్మెల్యే వద్ద ఆందోళన వ్యక్తం చేసారు. దీనిపై వెంటనే ఆయన స్థానిక నీటి పారుదల అధికారులతో మాట్లాడారు. పంట చివరిదశలో వున్నందున సాధ్యమైనంత మేరకు నీటి సరఫరా చేసి రైతులను ఆదుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్‌సిపి మండల కన్వీనర్ తమ్మన శ్రీనివాస్, నాంద్ర నాగమోహనరెడ్డి, తాడి మెహెర్ అదిత్యారెడ్డి, కట్టా రామకృష్ణ, తాడి వెంకన్నబాబు, తాడి రామచంద్రారెడ్డి, తమలంపూడి ఈశ్వరరెడ్డి, గెద్దాడ సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

## కనీస వేతనం చెల్లించాలని ఆశావర్కర్ల ర్యాలీ

విజయనగరం : ఆశావర్కర్లకు కనీస వేతనం తో పాటు, పారితోషికం బకాయిలు చెల్లించాలని, ఇతర సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఎపి ఆశావర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యాన పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఆర్‌టిసి కాంప్లెక్స్ వద్ద ప్రారంభమైన ప్రదర్శన ఎమ్మెల్యే మీసాల గీత ఇంటివరకు సాగింది.

ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి టివి రమణ మాట్లాడుతూ ఆశావర్కర్ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఎమ్మెల్యేలకు సామూహిక రాయభారం కార్యక్రమం చేపట్టామన్నారు. గ్రామాల్లో ఆశావర్కర్ల పాత్ర కీలకమైనదని, వారితో పని చేయించుకొని, పనికి తగ్గ వేతనం ఇవ్వకపోవడం అన్యాయమని అన్నారు. కేరళ, తెలంగాణా, హర్యానా, కర్నాటక, బెంగాల్, రాజస్థాన్, త్రిపుర రాష్ట్ర ప్రభుత్వాలు కేంద్రం చెల్లిస్తున్న పారితోషికాలతో పాటు గౌరవ వేతనాలు చెల్లిస్తున్నాయని, మన రాష్ట్ర ప్రభుత్వం మాత్రం ఆ విధంగా చెల్లించడం లేదని అన్నారు. గత నాలుగేళ్లుగా యూనిఫాం, అలవెన్సు, 104 అలవెన్సు, బకాయిలను చెల్లించడం లేదన్నారు.

ఈ నెల 16వ తేదిలోగా సమస్యలు పరిష్కరించకపోతే, 16, 17 తేదీల్లో 48 గంటల పాటు కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహిస్తూ, రోడ్డుపైనే వంటా, వార్పు చేపడతామన్నారు. కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్షులు బొత్స సుధారాణి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సేవలు అందించడంలో కీలకపాత్ర పోషిస్తున్న ఆశావర్కర్లకు కనీస వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం ఎమ్మెల్యే గీత కార్యాలయ సిబ్బందికి వినతి అందజేశారు. కార్యక్రమంలో ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## బొద్దాంలో ఘనంగా ప్రపంచ ఆరోగ్య దినోత్సవం

### గ్రామంలో ర్యాలీ, అవగాహన సదస్సు




వేపాడ : మండలంలోని బొద్దాం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి డాక్టర్ ఎన్. అనురాధ ఆధ్వర్యంలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. గ్రామంలో ముందుగా ర్యాలీ నిర్వహిస్తూ ఆనందంగా ఉండండి - ఆరోగ్యంగా జీవించండి అంటూ నినాదాలు చేశారు. అనంతరం స్థానిక పాఠశాలలో అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ అనురాధ మాట్లాడుతూ ప్రజలు, ఆరోగ్యంపై అవగాహన పెంచుకొని ఆరోగ్యంగా, ఆనందంగా జీవించాలని సూచించారు. మనిషికి ఏదైనా వ్యాధి సోకి అది ముదరకముందే ఆస్పత్రికి పోయి పరీక్షలు జరిపించుకుంటే తగిన మందులు వాడి ఆరోగ్యంగా జీవించవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు అప్పారావు, పిహెచ్‌సి సూపర్‌వైజర్లు ఎం.వెంకటలక్షి. వి.వి.రమణ, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## కుసుమ మడ్గావకర్‌కు అశ్రునివాళి



విజయనగరం : కేంద్ర మంత్రి పూసపాటి అశోక్ గజపతిరాజు మాతృమూర్తి కుసుమ మడ్గావకర్‌కు బొంకుల దిబ్బ కూరగాయల వ్యాపారస్తులు, కోట వద్ద ఆటో యూనియన్ సభ్యులు శనివారం సంతాప సభ నిర్వహించి శ్రద్ధాంజలి ఘటించారు.

ఈ కార్యక్రకమంలో జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి ఐవిపి రాజు, తెలుగు యువత పట్టణ ప్రధాన కార్యదర్శి పోల్నేటి మహేష్ పాల్గొన్నారు.

# దళిత యువకుల హత్యలపై న్యాయవిచారణ చేపట్టాలి

### దళిత ఐక్యవేదిక డిమాండ్



కాకినాడ : ఎస్సీ,ఎస్టీ అత్యాచార నిరోధక చట్టంను నిర్వీర్యం చేస్తూ సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును నిరసిస్తూ ఈనెల 2న జరిగిన భారత్ బంద్‌లో ప్రాణాలు కోల్పోయిన సంఘటనపై న్యాయ విచారణ చేపట్టాలని తూర్పుగోదావరి జిల్లాదళిత ఐక్యవేదిక డిమాండ్ చేసిందిస్థానిక అంబేద్కర్ భవన్‌లో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో దళిత ఐక్యవేదిక నాయకులు టి.నూకరాజు, కొండేపూడి ఉదయ్ కుమార్‌లు మాట్లాడుతూ ఎస్సీఎస్టీ అత్యాచార నిరోధక చట్టంనిర్వీర్యం చేస్తూ సుప్రీంకోర్టు తీసుకున్న నిర్ణాయాన్ని వ్యతి రేకిస్తూ శాంతియుతంగా చేపట్టిన భారత్ బంద్‌లో దళిత యువకులపై తూటాల వర్ష కురిపించి ప్రాణాలు బలిగొన్న పోలీసు హత్యలపై హత్యానేరం క్రింద కేసు నమోదు చేయాన్నారు. సుప్రీంకోర్టు ,హైకోర్టులకు రూలాఫ్ రిజర్వేషన్‌లు వర్తించాదా అని ప్రశ్నించారు. సుప్రీంకోర్టు హైకోర్టుల యందు ఎస్సీ, ఎస్టీ న్యాయవాదులను వెంటనే నియామకం చేయాన్నారు.రన్నారు.కొన్ని కరుడు గట్టిన హిందూ మతోన్మాద శక్తులైన ఆర్‌ఎస్‌ఎస్, భజరంగదళ్ సంస్థలపై వెంటనే నిషేధం విధించాలి. ఎస్సీ, ఎస్టీ కులాలకు చెందిన ప్రతీ ఉద్యోగికి ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం పూర్వస్థితిని కొనసాగించాలన్నారు. భారత దేశ ప్రథమ పౌరులైన రాష్ట్ర పతి సుప్రీంకోర్టు తీర్పును రీ కాల్ చేయాలన్నారు. అన్నిరాజకీయ పార్టీలు దళిత సంఘములు ప్రజా సంఘాలు సుప్రీం కోర్టును ఇంగ్లీషు వేయాని కోరారు.

ఉద్యమంలో అశువులు బాసిన అమర వీరుల కుటుంబాలకు ఎస్సీ ఎస్టీ అత్యాచార నిరోధక చట్టంప్రకారం పరిహారం చెల్లించాలన్నారు. అలాగే వారి కుటుం బాలకు 10 ఎకరాల భూమి, ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేసారు.పై అంశాలపై అన్నిరాజకీయ పార్టీలు,దళిత సంఘాలు, ప్రజా సంఘాల ప్రతినిధలుతో రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేసి భవిష్యత్ కార్యక్రమం రూపొందించడం జరుగుతుందన్నారు. ఈ కార్య క్రమంలో దళిత సంఘాలనాయకులు తాడి బాబ్జి, బచ్చుల కామేశ్వరరావు, బయ్యారాజేంద్ర ప్రసాద్‌కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక హెూదా ఆంధ్రుల హక్కు ....

### - మాజీ ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ



చోడవరం : ప్రత్యేక హెూదా ఆంధ్రుల హక్కు అని, దాన్ని సాధించలేక అధికార తెలుగుదేశం పార్టీ నేతలు మొసలి కన్నీరు కారుస్తున్నారని వైసీపి చోడవరం నియోజకవర్గ ఇన్‌ఛార్జి, మాజీ ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ అన్నారు. వామపక్షాలు, కాంగ్రెస్, ఇతర రాజకీయ పార్టీలతో కలసి తహశీల్దారు కార్యాలయం వద్ద శనివారం ఏర్పాటు చేసిన రిలే నిరాహార దీక్షలో ధర్మశ్రీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ధర్మశ్రీ మాట్లాడుతూ ఓటుకు నోటు కేసులో బయిటపడేందుకు ఏ.పి. సి.ఎం. చంద్రబాబు 5 కోట్ల ప్రజల మనోభావాలను భారతీయ జనతా పార్టీకు తాకట్టు పెట్టారన్నారు. ఐదేళ్ల పాలనలో మాయ, మోసంతోనే పరిపాలన సాగిందని, దీన్ని ప్రజలు ఇక సహించరన్నారు. భవిష్యత్తు తరాలు బాగుపడాలంటే విభజన హామీలు నెరవేర్చాలని, రాష్ట్రానికి ప్రత్యేక హెూదా ఇవ్వాల్సిందిగా వారు డిమాండ్ చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మండే శ్రీనివాసరావు, సి.పి.యం నాయకులు నాగిరెడ్డి సత్యనారాయణ, వైసీపి నాయకులు ఏడువాక సత్యారావు, పి.జయదేవ్ తదితరులు పాల్గొన్నారు.

# ముస్లింల సంక్షేమమే ముస్లింల హక్కుల పోరాట సమితి లక్ష్యం

అమలాపురం : ముస్లింల సంక్షేమమే ధ్యేయంగా ముస్లిం హక్కుల పోరాట సమితి పనిచేస్తుందని ఎంహెచ్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు షేక్ ఖాజావలి అన్నారు. అమలాపురంలో శనివారం జరిగిన కార్యకర్తల సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. ముస్లింలను రాజకీయ పార్టీలు కేవలం ఓటు బ్యాంకుగానే చూస్తున్నాయని, వారి సంక్షేమానికి చిత్తశుద్ధిగా కృషి చేయడం లేదని ఆరోపించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మైనార్టీల సంక్షేమానికి నామమాత్రంగా పథకాలు అమలు చేస్తున్నప్పటికీ అవి పేద ముస్లింలకు అందడంలేదని ఆరోపించారు. ముస్లింలు ఐక్యంగా ఉండి తమ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హాజీ మొహమ్మద్ ఫారూఖ్ షుబ్లి మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా ముస్లిం సమస్యల పరిష్కారం కోసం ముస్లిం హక్కుల పోరాట సమితి రాష్ట్ర వ్యాప్తంగా పోరాడుతుందని అన్నారు. ఈ సందర్భంగా కోనసీమ జోన్ అధ్యక్షునిగా షేక్ ఖాజాబాబు, కార్యదర్శిగా కర్రార్ హుస్సేన్, జిల్లా ప్రధాన కార్యదర్శిగా మొహమ్మద్ బషీర్‌లను నియమిస్తూ ఉత్తర్వులను జారీ చేసారు. అమలాపురం పట్టణ యువజన అధ్యక్షునిగా ఎండీ ఆషీక్, ఎస్‌కె ఇమ్రాన్‌ను ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు షేక్ అజహర్ అధ్యక్షత వహించగా, ఎంహెచ్‌పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు షేక్ బాబావలి, రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులు షేక్ నాగుల్ మీరా, టీడీపీ మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ ఖాజా షరీపుద్దీన్, వైసిఇ మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ అబ్దుల్ ఖాదర్, జాయింట్ సెక్రటరీ రాజాహుస్సేన్‌లు పాల్గొన్నారు.

## హెూదా సాధనే లక్ష్యం : వైసిపి ఉత్తరాంధ్ర కన్వీనర్ కోలగట్ల

### - ఎంపీల ఆమరణ దీక్షకు మద్దతుగా కొవ్వొత్తుల ర్యాలీ

విజయనగరం : రాష్ట్రానికి ప్రత్యేక హెూదా సాధనే ధ్యేయంగా వైసిపి పోరాడుతుందని, అప్పటివరకు పోరాటం ఆగదని వైసిపి ఉత్తరాంధ్ర కన్వీనర్ కోలగట్ల వీరభద్రస్వామి అన్నారు. వైసిపి ఎంపీలు ఢిల్లీలో చేపట్టిన నిరవధిక దీక్షకు మద్ధతుగా స్థానిక కోట జంక్షన్ నుంచి గంటస్థంభం వరకు కొవ్వత్తులు, కాగడాల ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యేక హెూదా ఇస్తామని, విభజన చట్టంలోని అంశాలను అమలు చేస్తామని చెప్పిన మోడి, చంద్రబాబు నాలుగేళ్లుగా నాటకాలు ఆడి నేడు రాజకీయ డ్రామాలకు దిగారన్నారు.

పదవులు ముఖ్యం కాదని ఎంపీ పదవులకు రాజీనామాలు చేయించి తమ పార్టీ పోరాడుతోందన్నారు. ప్రజల ఆకాంక్షలు గ్రహించిన చంద్రబాబు ప్రత్యేక ప్యాకేజి నుంచి యూటర్న్ తీసుకొని పార్లమెంట్ చివరి నిమిషంలో డ్రామాలు ఆడేందుకు ఢిల్లీ వెళ్లారన్నారు. నిజంగా ప్రత్యేక హెూదాపై ఆయనకు చిత్తశుద్ధి ఉంటే ఎంపీలతో రాజీనామా చేయించాలని డిమాండ్ చేశారు.

## డ్రైనేజీ వ్యవస్థ మెరుగు పరచాలి

కాజులూరు : గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచాలని స్థానికులు కోరుతున్నారు. ప్రధాన రహదారిలోను, గ్రామంలోను, ఆదిమాలల కాలనీ, చీకట్లవారిపేట, ఉడావారిపేట, విస్సికాలనీలు, కొత్తపేట తదితర ప్రాంతాల్లో డ్రైనేజీలు దుర్భరంగా ఉన్నాయి గ్రామంలోని సుమారు సగానికిపైగా డ్రేనేజీల్లోని మురుగునీరు ప్రధాన రహదారిలోని డ్రైనేజీ ద్వారానే కూరడ కాలువలోకి చేరుతుంది ఈ డ్రైనేజీల్లో పూడికలు పెరిగిపోవడంతో మురుగునీరు పారకుండా నిలిచిపోతోందని దాంతో దుర్గంధాన్ని భరించలేక పోతున్నామని గ్రామస్తులు వాపోతున్నారు. దోమల ఉధృతి పెరిగిపోయి అనారోగ్యాల పాలవుతున్నామని స్థానికులు వాపోతున్నారు. దీనిపై అధికారులు స్పందించి డ్రైనేజీ వ్యవస్థను మెరుగుదలకు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

అమలాపురం : ప్రతిఒక్కరూ తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సామాజికవేత్త, చిరంజీవ నర్సింగ్ హెూం అండ్ ఎమర్జన్సీ హాస్పిటల్ అడ్మినిస్ట్రేటర్ బి.ఎస్.రాధమ్మ అన్నారు. అమలాపురం బ్రిలియంట్ స్కూల్‌లో ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా రాధమ్మ, బ్రిలియంట్ పాఠశాల ఛైర్మన్ కల్వకొలను నారాయణలు పాల్గొన్నారు. ముందుగా వరల్డ్ హెల్త్ డే గురించి మాట్లాడుతూ ప్రతీ వ్యక్తికి ఆరోగ్యం అనేది చాలా అవసరమని, ఆరోగ్యంగా ఉంటేనే అతడు ఏ పనైనా చేయగలడని, కాబట్టి ఆరోగ్యకరంగా ఉండటానికి తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు. అనంతరం ఆరోగ్యంపై ప్రసంగించిన విద్యార్థినీ, విద్యార్థులు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను అతిథుల చేతుల మీదుగా అందజేసారు. కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో పాఠశాల పాఠశాల ప్రిన్సిపాల్ ఎన్.సుబ్రహ్మణ్యం, డాక్టర్ బడేటా నాగేశ్వరరావు, డాక్టర్ వరప్రసాద్, డాక్టర్ ఉమాకళ్యాణ్, సిబ్బంది రాంజీ రెడ్డిబాబు, సుమ, లక్ష్మి, రాము, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# బిజెపి నిరంకుశ పాలనపై 9న నిరసన

యానాం : కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వ నిరంకుశ పాలనపై, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుకు వ్యతిరేకంగా ఈ నెల 9న కాంగ్రెస్, దళిత సంఘాల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహిస్తున్నట్లు బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎం.ఎ. సిరాజుద్దీన్, మునిసిపల్ మాజీ ఛైర్మన్ గిడ్ల చంద్రరావు, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సంక్షేమ సంఘం అద్యక్ష కార్యదర్శులు బడుగు బలరాం, ఎల్. వెంకన్న బాబులు తెలిపారు. కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తరువాత కాంగ్రెస్ పాలిత ప్రాంతాలలో బిజెపి నిరంకుశ వైఖరి అవలంబిస్తూ కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా వ్యవహరిస్తోందని, దీనికి వ్యతిరేకంగా నిరసన తెలియజేసేందుకు ఎఐసిసి అధ్యక్షుడు రాహుల్ గాంధీ ఇచ్చిన పిలుపు మేరకు పరిపాలనాధికారి కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించనున్నట్లు వీరు తెలిపారు. దళితులపై దాడులు, అత్యాచారాలు, హత్యలు తీవ్ర స్థాయిలో జరుగుతున్నాయని, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసును నీరుగార్చేందుకు సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పునకు వ్యతిరేకంగా నిరసన తెలియజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రతీ ఒక్కరూ పాల్గొని జయ..ప్రదం చేయాలని కోరారు.

# అభివృద్ధి పనుల పరిశీలన

యానాం : పుదుచ్చేరి ఆది ద్రావిడ సంక్షేమ శాఖ డైరెక్టర్, కార్పొరేషన్ ఎండీ డి.రఘునాధన్ అభివృద్ధి పనులను పరిశీలించారు. ఆది ద్రావిడ శాఖ మంజూరు చేసిన నిధులతో చేపట్టిన వివిధ అబివృద్ధి పనులు వసతి గృహాలను ఆయన పరిశీలించారు. ప్రభుత్వ అతిధి గృహంలో అధికారులను కలిసి వివిధ సంఘాల నాయకులు ఇచ్చిన వినతిపత్రాలను స్వీకరించారు. ఎస్సీ కాంపొనెంట్ నిధులు దుర్వినియోగం చేస్తున్న అధికారులను, వారిపై ఒత్తిడి తెస్తున్న రాజకీయ నాయకులపైన ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేయాలని పలువురు నాయకలు డిమాండ్ పత్రంలో వినతులు చేశారు. ప్రభుత్వం నిర్మించిన ఇళ్లన్నీ పాడైపోయాయని, పునర్నిర్మాణానికి గృహ రుణాలు మంజూరు చేయాలని కోరారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, ఉపకార వేతనాలు సకాలంలో ఇవ్వాలని, 12 ఏళ్లుగా మూతపడిన వృత్తి సిక్షణ కేంద్రాన్ని పునరుద్ధరించాలని కోరారు. ఎస్సీ విద్యార్థులకు విద్యా రుణాలు మంజూరు చేయాలని, వ్యవసాయ కార్మికులకు యంత్రాల కొనుగోలుకు రుణాలు ఇవ్వాలని దళిత నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో ఆది ద్రావిడ శాఖ, పుదుచ్చేరి అధికారులు కుమారు వేలు, డి.డి. నాగలింగం, స్థానిక అధికారులు ఎల్.లోవరాజు, కె. రవికుమార్, పలువురు దళిత నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్తిపాడు బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడుగా రాజాల చిట్టిబాబు



అన్నవరం.... తూ.గో.జిల్లా స్ధానిక న్యాయవాది రాజాల. చిట్టిబాబు శుక్రవారం ప్రత్తిపాడు బార్ అసోసియేషన్ కు శుక్రవారం జరిగిన ఎన్నికలలో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడుగా ఏకగ్రీవముగా ఎన్నిక కావడం పట్ల స్ధానిక టిడిపి టౌన్ ప్రెసిడెంట్ వీర్ల.సూరిబాబు, మండల వైస్ ప్రెసిడెంట్ బొమ్మిడి. సత్తిబాబు, ఎఎమ్సీ వైస్ చైర్మెన్ మడ్డు.వీరబాబు బేసిక్ హెల్త్ కేర్ మెడికల్ ప్రాక్టీషనర్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి పదిలం. బెన్నబాబు, రౌతు.ప్రసాద్, న్యాయవాది డిఎస్వీ శర్మ తదితరులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు.

# ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్బంగా ప్రత్యేక హెల్త్ ప్యాకేజ్




విశాఖపట్నం: ప్రపంచ ఆరోగ్యదినోత్సవం సందర్భంగా ప్రస్తుత జీవన శైలిని దృష్టిలో పెట్టుకొని ప్రత్యేకమైన హృదయ సంబంధిత ప్యాకేజీను విశాఖపట్టణానికి చెందిన మైక్యూర్ ఆసుపత్రి వారు నగర వాసులకు గొప్ప రాయితీతో కూడుకున్న ఎస్సెన్షియల్ హార్ట్ చెక్ ప్యాకేజ్‌ను నేటినుంచి ప్రవేశపెడుతున్నట్టు ఆసుపత్రి యాజమాన్యం ప్రకటించింది. సుమారు 2500 విలుల చేసే ప్యాకేజ్ ను కేవలం 500 రూపాయలకే అందిస్తున్నట్టు ఈ సందర్భంగా తెలియచేశారు . ఈ ప్యాకేజిలో ఈ.సి.జి. , 2డా ఎకో , మధుమేహ పరీక్షలతో పాటు గుండె వ్యాధి నిపుణలచే ఉచిత కన్సల్టేషన్‌ను జతపరిచారు. ఈ ప్యాకేజీను కార్డియోలాజిస్ట్ డాక్టర్లు జి. రవి కుమార్ మరియు ఎన్.వీ. గౌరీ శంకర్ రెడ్డి గార్ల చేతులమీదుగా ప్రవేశపెట్టారు. 40 సంవత్సరాలు పైబడ్డ స్త్రీ మరియు పురుషులు సంవత్సరానికి ఒక్కసారైనా తప్పనిసరిగా ఇటువంటి వైద్య పరీక్షలను చేయించుకోవడంవల్ల గుండెకి సంబందించిన వ్యాధులను ముందస్తుగా గుర్తించి తగు జాగ్రత్తలు తీసుకోవచ్చని డాక్టర్ జి. రవి కుమార్ సూచించారు. అలాగే ఈ నెల మొత్తము ప్రతిరోజు సాయంత్రం 4 నుంచి 6 వరకు ప్రతిఒక్కరికి ఉచిత కార్డియాలజీ కన్సల్టేషన్‌ను కల్పిస్తున్నామని అందు కు 8886651490 / 8886651509 కు ఫోన్ చేసి ముందస్తుగా నమోదు చేయించుకోవాలని తెలియజేసారు. ఈ సమావేశంలో ఆసుపత్రి ప్రతినిధులు శ్రీమతి పద్మజ మరియు మహేష్ దెగ్లూర్కర్ మరియు ఇతర వైద్యులు పాల్గొన్నారు.

### ఎస్సీ, ఎస్టీ (అత్యాచారాల నిరోధక) చట్టంపై

# సుప్రీం కోర్టు తీర్పుకు నిరసనగా నేడు సభ



అమలాపురం : షెడ్యూల్డ్ కులాలు, తెగల (అత్యాచారాల నిరోధక) చట్టంపై సుప్రీంకోర్టు తీర్పుకు నిరసనగా మానవ హక్కుల వేదిక తూర్పు గోదావరి జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 8వ తేదీ ఆదివారం ఉదయం 9 గంటలకు స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో సభను నిర్వహిస్తున్నట్లు జిల్లా ప్రధాన కార్యదర్శి నామాడి శ్రీధర్ తెలిపారు. ఈ చట్టం దుర్వినియోగం అవుతున్నదనే సాకుతో నియంత్రించేందుకు సుప్రీంకోర్టు ఇటీవల ఇచ్చిన తీర్పు దళిత, ఆదివాసీ ప్రజానీకం హక్కుల పరిరక్షణను ప్రశ్నార్ధకం చేసిందని అన్నారు. దళితులు, ఆదివాసులపై దాడులు పెరుగుతున్నాయని, సకాలంలో కేసులు నమోదు కావడం లేదని జాతీయ ఎస్సీ కమిషన్ ఇటీవలే తీవ్ర ఆందోళన వ్యక్తం చేసిందని గుర్తుచేసారు. ఈ చట్టం అమలు తీరుతెన్నులు అధమ స్థాయిలో ఉన్నపుడు, చట్టం దుర్వినియోగమవుతుందని గగ్గోలు పెట్టడం వెనుక ఆంతర్యం ఏమిటో అర్ధం చేసుకోవాలని కోరారు. అమాయకుల హక్కుల్ని రక్షించడమే తన ఉద్దేశ్యమని సుప్రీంకోర్టు అంటుంటే, తీర్పుతో తనకు సంబంధం లేదని ప్రభుత్వం చెబుతుంది కాబట్టి ప్రజలే ఈ చట్టాన్ని కాపాడుకోవాలని ఆయన అన్నారు. ఈ సభలో పలువురు న్యాయవాదులతో పాటు వివిధ ప్రజా సంఘాల నాయకులు పాల్గొంటారని శ్రీధర్ పేర్కొన్నారు.

## అన్నవరం వై జంక్షన్ వద్ద ఘోరమైన రోడ్డు ప్రమాదం



అన్నవరం : తూ.గో.జిల్లా అన్నవరం జాతీయరహదారి వై జంక్షన్ వద్ద ఘోరమైన రోడ్డు ప్రమాదం జరిగింది.అయితే ఎపి5 డిఎక్స్ 3407 బైకుపై ప్రయాణిస్తున్న వారిని ఎదురుగా వస్తున్న లారీ ఢీ కొట్టడంతో ప్రమాదవసాత్తు తమదాల. గంగాభవానీ(30) అక్కడికక్కడే మృతి చెందింది. మరో ఇద్దరి(విష్ణు, కృష్ణ )కి తీవ్ర గాయాలు. ప్రమాదంలో గాయపడిన వారు అడ్డతీగల మండలం పాపంపేట గ్రామస్థులు గా గుర్తించి నేషనల్ హైవే అంబులెన్స్ నందు తుని ఏరియా ఆసుపత్రికి తరలించారు.స్ధానికి ఎస్సై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఘనంగా భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

రావులపాలెం: బి.జె.పి మహిళామోర్చ జిల్లా ఉపాధ్యక్షురాలు నందం శ్రీలక్ష్మి స్వగృహం వద్ద శుక్రవారం భారతీయ జనతా పార్టీ 38వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. బి.జె.పి మండల ఇన్‌చార్జ్ గంట్రోతు వీరగోవిందరావు అధ్వర్యంలో పార్టీ జెండా ఆవిష్కరణ చేసారు. అనంతరం పార్టీ వ్యవస్థాపకులు శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ చిత్ర పటానికి బిజెపీ జిల్లా కార్యవర్గ సభ్యులు కంకటాల వెంకటరత్నం పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నందం శ్రీలక్ష్మి మాట్లాడుతూ దేశంలోని జనం కోసం, వారికి రక్షణగా దేశ సేవలు చేయడానికి భారతీయ జనతా పార్టీ ఆవిర్భవించిందని అన్నారు. అనంతరం బ్రైట్‌లైట్ అనాద, వృద్ధుల ఆశ్రమంలో భోజనాలు ఏర్పాటు చేశారు.

ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి జనిపిరెడ్డి తాతారావు, మండల కార్యదర్శి గందం వీరభద్ర, మహిళామోర్చ మండల అధ్యక్షురాలు తళారి లలిత, ద్వారంపూడి సీతారత్నం, అంగిన ప్రసాద్, చింతా దుర్గా విజయలక్ష్మి,కుడుపూడి దావీదు, దారపు సాయి జగన్నాద్ తదితరులు పాల్గొన్నారు.

## వెంకన్న అన్నదాన ట్రస్ట్‌కు ఆవిరి యంత్ర సామాగ్రి

రావులపాలెం : ఆత్రేయపురం మండలం, వాడపల్లిలో వేంచేసియున్న శ్రీ వేంకటేశ్వర స్వామి అన్న ప్రసాద ట్రస్ట్‌కు బొమ్మూరుకు చెందిన భక్తుడు ఆవిరి యంత్ర సామాగ్రి అందజేసారు. శనివారం బొమ్మూరు వాస్తవ్యులు మత్సేటి శివ సత్యవతి కుటుంబ సభ్యులు వెంకన్న అన్నప్రసాద ట్రస్ట్‌కు లక్ష రూపాయలు విలువగల ఆవిరి యంత్ర సామాగ్రి కొనుగోలుకు సొమ్ము అందజేసారు.

వీరికి ఆలయ చైర్మన్ కరుటూరి నరసింహరావు, ఈఓ ముదునూరి సత్యనారాయణరాజు, ధర్మకర్తల మండలి సభ్యులు వేగేశ్న లక్ష్మీపతిరాజులు స్వామి వారి చిత్ర పటాన్ని అందించారు.

ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది, ధర్మకర్తల మండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అన్ని రంగాల్లో జిల్లా అభివృద్ధి జరగాలి

- అధికారుల ప్రజా ప్రతినిధుల మధ్య సమన్వయం ఉండాలి
- జిల్లా సమీక్ష సమావేశంలో స్పష్టం చేసిన ఇన్‌ఛార్జి మంత్రి నిమ్మకాయల చినరాజప్ప



విశాఖపట్నం: జిల్లా అన్ని రంగాలలో సమగ్రాభివృద్ధి జరగాలని జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి, ఉప ముఖ్యమంత్రి నిమ్మకాయల చినరాజప్ప ఆకాక్షించారు. శనివారం ఇన్‌చార్జి మంత్రి అధ్యక్షతన జిల్లా సమీక్షా సమావేశం స్థానిక గవర్నర్ బంగ్లాలో జరిగింది. ఈ సందర్భంగా ఇన్చార్జి మంత్రి అధికారులనుద్దేశించి మాట్లాడుతూ జిల్లా అబివృద్ధికి అధికారులంతా చిత్తశుద్ధితో పని చేయాలని అధికారులకు ఏ పథకాల అమలులో సమస్యలుంటే తమ దృష్టికి తెవాలని అన్నారు. నిర్మాణాత్మకమైన సమస్యలపై అసెంబ్లీలో చర్చించి పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పని చేసిన నాడే సమస్యలు తలెత్తవని అన్నారు. ప్రతి శాఖ తమ పథకాలను నూటికి నూరు శాతం ప్రజలకు చేరేలా పనిచేయాలని, పింఛన్లు, గృహాలు, ఉపాధి హామీ ద్వారా చేపడుతున్న పనులు శత శాతం ఖచ్చితంగా వుండాలని అన్నారు.

కలెక్టర్‌కు అభినందనలు

కొత్తగా మూడు రెవెన్యూ మండలాలు ఏర్పాటుకు కృషి చేసిన జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్‌కు శాసనసభ్యులంతా అభినందనలు తెలుపుతూ తీర్మానం చేశారు. కలక్టర్ కృషి వలననే జిల్లాలో కొత్తగా మహారాణిపేట, ములగాడ, గోపాలపట్నం మండలాలు ఏర్పాటు కావడంతో ఆయా ప్రాంతాల ప్రజలకు రెవెన్యూ సేవలు సులభంగా అందుతాయని, వారి కష్టాలు తీరి సంతోషంగా వుంటారని శాసనసభ్యులంతా అభిప్రాయపడ్డారు. అదే విధంగా ఉపాధి హామీ పథకం అమలులో జాతీయ స్థాయిలో విశాఖపట్నం రెండవ స్థానంలోనూ, రాష్ట్ర స్థాయిలో మొదటి స్థానంలో నిలిచినందుకు జిల్లా కలక్టర్ ప్రవీణ్ కుమార్ ను, డ్వామా పీడీ కల్యాణ చక్రవర్తికి సభలో అబినందనలు తెలుపుతూ తీర్మానించారు.

వ్యవసాయ అనుబంధాల సమీక్ష
పశుగ్రాసం ప్రభుత్వమే సరఫరా చేయాలి
మంత్రి అయ్యన్న స్పష్టం

రైతులకు కిలో రెండు రూపాయలకే సరఫరా చేసే పశు గ్రాసం రైతులకు అందే వరకూ అయ్యే రవాణా ఖర్చును ప్రభుత్వమే భరించాల్సి వుండగా రైతుల నుండి రవాణా ఖర్చులను వసూలు చేస్తున్నారని, దీనిపై విచారణ గావించి చర్యలు తీసుకోవాలని రాష్ట్ర రహదారుల భవనాల శాఖ మంత్రి చింతకాయలఅయ్యన్నపాత్రుడు అధికారులకు సూచించారు. ఉద్యాన శాఖ ద్వారా కాయగూరల పెంపకాన్ని ప్రోత్సహించాలని మంత్రి అయ్యన్న ఉద్యాన శాఖ అధికారులకు సూచించారు. శాసనసభ్యులు పీలా గోవింద సత్యనారాయణ మాట్లాడుతూ మండల స్థాయి సమావేశాలకు ఉద్యాన శాఖ అధికారులు హాజరం కావడం లేదని, స్టడీ టూర్‌కు రాష్ట్రంలోనే అతి తక్కువగా ఈ జిల్లా రైతులను పంపుతున్నారని మంత్రులకు ఫిర్యాదు చేశారు. ఏజెన్సీలో గొర్రెలను ఇస్తామని గిరిజనుల నుండి 3 వేల రూపాయలను వసూలు చేశారని, ఆ డబ్బును ఎందుకు వసూలు చేశారో తెలియదని, ఇంతవరకూ గొర్రెలు కూడా మంజూరు కాలేదని శాసనసభ్యులు కిడారి సర్వేశ్వరరావు విచారణ గావించాలని కోరారు. పరిశ్రమల ద్వారా వెలువడే రసాయనిక వ్యర్ధాల వలన సముద్రంలో కొన్నిరకాల చేపలు అంతరించిపోతున్నాయని, చేపల వేటకు విరామం ప్రకటించినట్లుగానే పరిశ్రమల వ్యర్థాలకు కూడా విరామం ప్రాటిస్తే బాగుంటుందని శాసనసభ్యులు వాసుపల్లి గణేష్ కుమార్ కోరారు. వ్యర్థాలలో ప్రమాదకర రసాయనాలుంటే ఆయాకంపెనీలకు నోటీసులు జారీ చేసి, కంపెనీల తొలగింపునకు సిఫార్సు చేయాలని కలెక్టర్ అన్నారు.

అసంపూర్తిగా మిగిలిపోయిన పాఠశాల భవనాలకు ఎంఎల్ఎ నిధులు

సర్వశిక్షా అభియాన్ ద్వారా చేపడుతున్న పాఠశాల భవనాలు నిధులు లేక కొన్ని చోట్ల అసంపూర్తిగా మిగిలిపోయాయని వీటిని పూర్తి చేయడానికి శాసనసబ్యుల నిధులు నుండి మంజూరు చేయడానికి అనుమతించాలని రాష్ట్ర రహదారుల భవనాల శాఖ మంత్రిచింతకాయల అయ్యన్నపాత్రుడు కోరారు. ఈ సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువచ్చారు.



## అంతరిక్షంలో హోటల్..

# ధర ఎంతో తెలుసా?

### 2022 నుంచి అందుబాటులోకి..!



హ్యూస్టన్: ఏంటేంటీ..? అంతరిక్షంలో హోటలా..! అంటే గ్రహాలు తిరుగుతూ ఉంటాయి. శాటిలైట్లు కనబడతాయి. నక్షత్రాలు మెరుపులుంటాయి.. అక్కడేనా? అంటే అవునండీ సరిగ్గా అక్కడే. అంతరిక్షంలో హోటల్ పెట్టడం సాధ్యమేనా అంటే సాధ్యం చేసి చూపిస్తాం అంటోంది అమెరికాలోని హ్యూస్టన్‌కు చెందిన ఓరియన్ స్పాన్ అనే సంస్థ. 2021 నాటికి అంతరిక్షంలో తొలి లగ్జరీ హోటల్‌ను ఏర్పాటు చేస్తారట. 2022 నుంచి ఈ హోటల్‌కు అతిథులను ఆహ్వానిస్తామని చెబుతున్నారు సంస్థ ప్రతినిధులు.

అరోరా స్టేషన్ పేరుతో ఈ హోటల్‌ను 2021 చివరి నాటికి ఏర్పాటు చేయనున్నట్లు ఓరియన్ స్పాన్ చెబుతోంది. 35స14 అడుగుల విస్తీర్ణంతో ఉండే ఈ హోటల్‌లో నలుగురు పర్యాటకులు, ఇద్దరు సిబ్బంది ఉండొచ్చు. అలా ఒకసారి ఈ హోటల్‌కు వెళ్లినవారు 12 రోజుల పాటు ఉంటారు. మరి ఇందుకోసం ఎంత చెల్లించాలో తెలుసా.. ! ఒక వ్యక్తికి 9.5 మిలియన్ డాలర్లు(అంటే భారత కరెన్సీలో దాదాపు రూ. 61కోట్లకు పైమాటే). అంటే ఒక రాత్రికి 8లక్షల డాలర్లు. దీంతో పాటు 80వేల డాలర్లు డిపాజిట్ చేయాల్సి ఉంటుంది. ఈ డిపాజిట్‌ను టూర్ అనంతరం రీఫండ్ చేస్తారట.

ప్రజలను అంతరిక్షంలోకి తీసుకెళ్లడమే మా లక్ష్యం అంటున్నారు ఓరియన్ స్పాన్ వ్యవస్థాపకులు, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఫ్రాంక్ బంగర్. అయితే భవిష్యత్‌లో రాకెట్ ప్రయోగాల ధరలు తగ్గనున్న నేపథ్యంలో తాము హోటల్ ధరలను 10 మిలియన్ డాలర్ల కంటే తక్కువే ప్రకటించామని ఆయన చెబుతున్నారు. ఓరియన్ స్పాన్ చెబుతున్న ఈ హోటల్‌లో జీరో గ్రావిటీ ఫ్లయింగ్, హైస్పీడ్ ఇంటర్నెట్‌తో లైవ్ స్ట్రీమింగ్ కూడా చేసుకునే సదుపాయం ఉంటుందట.

అయితే ఈ అవకాశం అందరికీ కల్పించబోమని ఫ్రాంక్ చెబుతున్నారు. ఎవరికైతే అంతరిక్షం, ఖగోళశాస్త్రం మీద ఆసక్తి ఉంటుందో వారికే అవకాశమిస్తామంటున్నారు. అంతరిక్షంలో బీచ్ లాంటి అనుభూతి ఏమీ మేం ఇవ్వట్లేదు. ఒక వ్యోమగామి ఎలా ఉంటారో అలాంటి అనుభవాన్ని అందిస్తాం అని ఫ్రాంక్ తెలిపారు. మరి ఈ అంతరిక్ష హోటల్‌కు ఎవరు వెళ్తారో తెలుసుకోవాలంటే మరికొన్నేళ్లు ఆగాల్సిందే.

# న్యూరో ఎండోక్రైయిన్ ట్యూమర్ సదస్సు



విశాఖపట్నం : న్యూరో ఎండోక్రెయిన్ ట్యూమర్ (క్యాన్సర్)లు అతి తక్కువగా వచ్చే ట్యూమర్‌లలో ఒకటి. ఇవి సాధారణంగా చిన్న మరియు పెద్ద పేగులతో ఏర్పడుతూ మిగతా అవయవాలు అయిన ఊపిరితిత్తులు, క్లోమములకు వచ్చే అవకాశాలు ఎక్కువగా వున్నాయి. వీటిని కార్సినయడ్ మరియు న్యూరో ఎండోక్రియన్ క్యాన్సర్‌లు అని కూడా పిలుస్తారు. కాని ఇప్పుడు వీటిని న్యూరో ఎండోక్రెయిన్ ట్యూమర్‌లు అని ఒక పేరుతో పిలుస్తున్నారు.

రాష్ట్రంలోనే మొట్టమొదటిసారిగా ఎంవీపీ కాలనీ మహాత్మాగాంధీ క్యాన్సర్ హాస్పిటల్ & రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ లో డా.వి.మురళీకృష్ణ, డా.రాఘవ కశ్యప్ విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ నేడు ఆదివారం న్యూరో ఎండోక్రెయిన్ ట్యూమర్ అవగాహనా సదస్సు ఒక ప్రముఖ హోటల్‌లో నిర్వహిస్తున్నారు. ఈ అవగాహనా సదస్సుకు ముఖ్య అతిధిగా డా.ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డా.సి.వి.రావు పాల్గొంటారు. ఈ కార్యక్రమంనకు న్యూ ఢిల్లీ, ముంబయి నుంచి ప్రముఖ డాక్టర్లు పాల్గొంటారని అన్నారు.

## 'అఖిలపక్ష సమావేశానికి ఎందుకు రావాలి'

### బీజేపీ పక్ష నేత విష్ణుకుమార్‌రాజు



విశాఖపట్నం: ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాజకీయలబ్ది కోసమే అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేస్తున్నారని బీజేపీ పక్ష నేత విష్ణుకుమార్‌రాజు విమర్శించారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఉపయోగం లేని ఈ సమావేశానికి తాము ఎందుకు హాజరు కావాలని ప్రశ్నించారు. సొంత లాభం కోసమే చంద్రబాబు అఖిలపక్ష భేటీ పెట్టారన్నారు. మొదట కేంద్రం ఇచ్చిన ప్యాకేజీని ఒప్పుకున్న చంద్రబాబు, రాజకీయ ప్రయోజనాల కోసమే యూటర్న్ తీసుకున్నారని వ ం ం డి వ డ్డా ం ం. పార్లమెంట్‌లో టీడీపీ చేస్తున్న పనులు సమర్ధనీయం కాదని, అదే పనిని అసెంబ్లీలో ప్రతి పక్షాలు చేస్తే ఊరుకుంటారా అని ప్రశ్నించారు. అసెంబ్లీలో ప్రశ్నించడానికి ప్రతిపక్షాలకు సమయం కూడా ఇవ్వని చంద్రబాబు అఖిలపక్ష సమావేశాని?కి రండి అనడం సబబు కాదన్నారు. ప్రధాన ప్రతిపక్షాన్ని బయటకు పంపి ప్రశ్నించకుండా గొంతు నొక్కారని ఆరోపించారు. ఎన్డీయే ప్రభుత్వం రాష్టానికి మేలు చేద్దామని చూస్తే, చంద్రబాబు సోనియా, రాహుల్‌తో కలిసి నిరసన చేపట్టడం ఉపయోగం లేని పని అని విష్ణుకుమార్ పేర్కొన్నారు.

## ఏపీకి ప్రత్యేక హెూదా కోసం

# వైకాపా శ్రేణులు రిలే నిరాహార దీక్షలు



గాజువాక: ఏపీకి ప్రత్యేక హెూదా ప్రకటించాలని కోరుతూ గాజువాక వైకాపా సమన్వయకర్త తిప్పల నాగిరెడ్డి ఆద్వర్యంలో గాజువాక ప్రధాన కూడలిలో వైకాపా శ్రేణులు శనివారం రిలే నిరాహారదీక్షలను చేపట్టారు. ఈ రిలే నిరాహార దీక్షలను గాజువాక వైకాపా సమన్వయకర్త తిప్పల నాగిరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యేక హెూదా కావాలని తమ నాయకుడు వైకాపా అధ్యక్షులు అనేక పోరాటాలు చేస్తున్నారని, అందులో భాగంగా పార్లమెంటు వైకాపా సభ్యుల రాజీనామాచేసి నిరాహార దీక్షలో పాల్గొంటున్న సందర్భంగా వారికి మద్దతుగా అధిష్ఠానం పిలుపు మేరకు ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. రాష్ట్రంలోని అధికార తెదేపా ప్రభుత్వం ఏపీకి ప్రత్యేకహెూదా తేవడంలో పూర్తిగా విఫలం అయ్యిందని విమర్శించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు భాజపా ప్రభుత్వానికి అమ్ముడు పోయారని ధ్వజమెత్తారు. ప్రత్యేకహెూదాఅంశాన్ని పక్కదోవ పెట్టించి, ప్రత్యేక ప్యాకేజికి మొగ్గుచూపి తెదేపాప్రభుత్వం ఏపీ ప్రజలను మోసం చేసిందని విమర్శించారు. ప్రత్యేకహెూదా, విశాఖకు ప్రత్యేక రైల్వేజోన్ ప్రకటించేవరకు వైకాపా పోరాటం ఆగదని అన్నారు. వివిధ మార్గాలలో నిరసన కార్యక్రమాలను ఇప్పటికే చేపట్టామని, పోరాటాన్ని మరింత ఉదృతం చేసి ప్రత్యేక హెూదా సాధిస్తామని ఆశాభావాన్ని వ్యక్తం చేసారు. ఈ రిలేనిరాహారదీక్షలలో వైకాపా నాయకులు ఏన్నేటిరమణ, ఉరుకూటిఅప్పారావు, వెంపాడ అప్పారావు, రాజానరమణారావు, చిత్రాడరమణ, ధర్మాలశ్రీను, మొల్లిశ్రీను, పల్లా చినతల్లి, రెడ్డిజగన్నాధం, కటికల కల్పన, రోజారాణి, ఈగలపాటి యువశ్రీ, శిరీషా, శాంతికుమారి, గొంతిన సత్యవతి, కరణం లక్ష్మి, భారతి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఐసీఐసీఐ స్కాం : ప్రభుత్వ కీలక చర్య

న్యూఢిల్లీ: ఐసీఐసీఐ-వీడియోకాన్ రుణ వివాదంలో ప్రభుత్వం కీలక చర్య చేపట్టింది. ఐసీఐసీఐ బోర్డు నామినీని తొలగించింది. ఈ స్థానంలో కొత్త వ్యక్తిని నియమించింది. బ్యాంకు బోర్డులో ప్రభుత్వ నామినీ డైరెక్టర్‌గా ఉన్న అమిత్ అగర్వాల్ స్థానంలో లోక్ రంజన్‌ను నియమించింది. ఫైనాన్షియల్ సర్వీసెస్ విభాగం జాయింట్ సెక్రటరీగా ఉన్న రంజన్ నియమాకం ఏప్రిల్ 5నుంచి అమల్లోకి వచ్చింది. ఈ మేరకు ఆర్థిక మంత్రిత్వ శాఖ బ్యాంకుకు సమాచారం అందించింది. ఇటీవల వెలుగులోకి వచ్చిన భారీ కుంభకోణం, ఇతర పరిణామాల నేపథ్యంలో ప్రభుత్వం ఈ చర్య తీసుకుంది.

మరోవైపు 3,250 కోట్ల రూపాయల స్కాం ఆరోపణలపై రంగంలోకి సీబీఐ.. చందా కొచ్చర్ భర్త, దీపక్ కొచ్చర్, వీడియోకాన్ ఎండీ వేణుగోపాల్ ధూత్‌పై ప్రాథమిక విచారణ చేపట్టింది.

అటు ఈ వివాదంలో అవిస్టా సంస్థపై కూడా అనుమానాలు మొదలయ్యాయి. ఈ నేపథ్యంలోనే మూడురోజుల క్రితం ముంబై విమానాశ్రయంలో అదుపులోకి తీసుకున్న దీపక్ కొచ్చర్ సోదరుడు విజయ్ కొచ్చర్‌ను శనివారం కూడా విచారిస్తోంది.

GREATER VISAKHAPATNAM MUNICIPAL CORPORATION
VIZAG ...ahead
స్వచ్ఛ ఆంధ్ర | స్వచ్ఛ విశాఖ
Tender Notice No.01/2018-19/EE(PL&C)/ADH/GVMC, Dt:04-04-2018
01. Number of Works : 01 No (One)
02. Value of Works (ECV) : Rs.6.25 Lakhs
03. Down Loading Starting Date : 04-04-2018 @ 08.00 PM
04. Down Loading End Date : 19-04-2018 @ 02.30 PM
05. Last date of Submission of bid : 19-04-2018 @ 03.00 PM
06. Date of opening Tenders : 19-04-2018 @ 03.01 PM
Further details at http://www.apeprocurement.gov.in
O/o the Superintending Engineer(PL&C), GVMC
For Commissioner GVMC
పరిశుభ్రతే మన ఆరోగ్యం

### ఢిల్లీకి వెళ్లనున్న విజయమ్మ

హైదరాబాద్ : వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ గౌరవ అధ్యక్షురాలు వైఎస్ విజయమ్మ ఢిల్లీ వెళ్లను న్నారు. ప్రత్యేక హోదా కోసం తమ ఎంపీ పదవులను వదులుకొని ఢిల్లీలో ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్న లోక్‌సభ సభ్యుల దీక్షా శిబిరాన్ని ఆమె సందర్శించనున్నారు.

## ఆనందకుమార్‌ను పరామర్శించిన మాజీ స్పీకర్



ఆనంద్‌కుమార్‌ను పరామర్శిస్తున్న మాజీ స్పీకర్

నర్సీపట్నం : ప్రత్యేక హోదా కోసం ఆమరణ నిరాహారదీక్ష చేపట్టిన అప్పన ఆనంద్‌కుమార్‌ను శనివారం మాజీ శాసనసభ స్పీకర్ నాదెండ్ల మనోహర్, మాజీ మంత్రీ పసుపులేటి బాలరాజు పరామర్శించారు.

ఈ సందర్బంగా మనోహర్ మాట్లాడుతూ విద్యార్థులు ద్వారానే ప్రత్యేకా హోదా సాధ్యం అవుతుందన్నారు. విద్యార్ధుల ఉద్యామానికి కాంగ్రెస్ పార్టీ ఏప్పుడు మద్దతు ఇస్తుందన్నారు. ఇక ముందు నర్సీపట్నంలో విద్యార్ధులు చేసే పోరాట కార్యక్రమాలులో తాను పాల్గొంటానని తెలిపారు. ఆయనతో పాటు విద్యార్ధులు నాయుడు, బాస్కర్, క్రాంతి, తాతాజీ పాల్గొన్నారు.

# దళితుల అభ్యున్నతికి టీడీపీ కృషి




రోలుగుంట : దళితుల అభ్యున్నతికి టీడీపీ కృషిచేస్తుందని మండల టీడీపీ అధ్యక్షులు గండి సింహాది అన్నారు. మండలంలో శరభవరం, కొవ్వూరు, కె.నాయుడుపాలెం, రోలుగుంట గ్రామాల్లో దళిత తేజం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళితుల కోసం చంద్రబాబునాయుడు ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారన్నారు. వాటిని దళితులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, టిడిపి పార్టీ మండల అధ్యక్షులు జి.చంద్రమౌళి, సుర్ల కృష్ణ, నరసింహమూర్తి పాల్గొన్నారు.

### పలు గ్రామాల్లో కొత్త పింఛన్లు పంపిణీ

గొలుగొండ : మండలంలో పలు పంచాయతీల్లో శనివారం ఎంపిపి సుర్ల లక్ష్మీనారాయణ కొత్త పింఛన్లను పంపిణీ చేశారు. మండలంలో శనివారం పప్పుశెట్టిపాలెం, జోగుంపేట, కసిమి గ్రామాల్లో నూతనంగా మంజూరైన పింఛన్లు ఆయన అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మండలంలో 434 వివిధ రకాలైన పింఛన్లు ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. అర్హులైన ప్రతీ ఒక్కరికీ పింఛన్లు మంజూరు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగు యువత అధ్యక్షుడు బెల్లపు కొండల రావు, సర్పంచ్ బెల్లపు రాజులమ్మ, నాయకులు లగుడు అప్పలనాయుడు, రాయపురెడ్డి రామకృష్ణ, కసిమి సర్పంచ్ శ్రీను, పంచాయతీ కార్యదర్శి జలుమూరు రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.

రోజుకి రూ. 25/- మాత్రమే
Size 1x3
Minimum 7 days
విజయభాను క్లాసిఫైడ్స్
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్: 2564353, 2569004

# సీతఖండి ఉపాధ్యాయుడు సస్పెండ్

గొలుగొండ : సీతకండి ఉపాధ్యాయుడును సస్పెండ్ చేస్తూ తమకు డిఈఒ నుండి ఆదేశాలు అందాయని మండల విద్యాశాఖాధికారి జి.నాగేంద్ర తెలిపారు.మండలంలో సీతఖండి ప్రాధమిక పాఠశాలలో పని చేస్తున్న అనిమిరెడ్డి సాంబమూర్తి ఉపాధ్యాయుడుగా ఎనిమిది ఏళ్లు పూర్తి కావడంతో గత ఏడాది విశాఖపట్నం జివిఎంసికి ఆన్‌లైన్ బదిలీ ప్రక్రియలో ప్రభుత్వం బదిలీ చేసిందన్నారు. అయితే ఆయన రిలీలింగ్ ఉపాధ్యాయుడు రాకపోవడంతో ఎనిమిది ఏళ్లుగా ఉపాధ్యాయుడుగా సీతఖండి పాఠశాలలో కొనసాగుతున్నారు. అయితే బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు రిలీవింగ్

రాకపోవడంతో పాఠశాలలో కొనసాగుతున్న ఉపాధ్యాయులకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు ఏసి రిలీవింగ్ చేయాలని డిఈఒ నుండి మండల విద్యాశాఖాధికారికి ఆదేశాలు అందాయన్నారు. దీంతో రాజుపేట పాఠశాల నుండి ఉపాధ్యాయుడు నియమించామన్నారు. సాంబమూర్తి రిలీవింగ్ కాకుండా విద్యాశాఖపై పలు ఆరోపణలు ఏయడంతో విచారణ చేపట్టి నివేదిక అందించాలని డిఇఒ తమను ఆదేశించారని తెలిపారు. నివేదిక అందించిన అనంతరం దాని ఆధారంగా ఉపాధ్యాయుడును సస్పెండ్ చేస్తూ ఆదేశాలు జారీ చేశారని తెలిపారు.

# సమస్యల పరిష్కరించేందుకే పల్లెనిద్ర




నాతవరం : సమస్యలు పరిష్కరించేందుకే పల్లెనిద్ర కార్యక్రమ ముఖ్య ఉద్దేశ్యమని నాతవరం ఎంపిడిఒ ఎల్.యాదగిరీశ్వరావు అన్నారు. శుక్రవారం మాధవనగరం గ్రామంలో పల్లెనిద్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో తిరిగి మరుగుదొడ్లను పరిశీలించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ వేసవిలో నీటి ఎద్దడి లేకుండా ప్రత్యేక చర్యలు చేపట్టామన్నారు. మరుగుదొడ్లను వేగవంతంగా నిర్మించాల్సిన అవరసం ఉందన్నారు. సమస్యలను పల్లెనిద్రలో తెలియజేస్తే పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సోముల చినతల్లి, వైస్ సర్పంచ్ గంటా శ్రీను, సాక్షరభారత్ కోఆర్డినేటర్ గోవిందరావు, మండల స్థాయి అధికారులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# సరిహద్దులో మావోయిస్టుల కదలికలు

## అప్రమత్తమైన పోలీసులు

కొయ్యూరు : విశాఖ తూర్పు గోదావరి జిల్లాల సరిహద్దు అటవీ ప్రాంతంలో మావోయిస్టుల కదలికలు ఉన్నట్టు నిఘా వర్గాల సమాచారం. కొన్ని మాసాలుగా ప్రశాంత వాతావరణం నడుమ ఉన్న సరిహద్దు అటవీ ప్రాంతంలో తిరిగి మావోయిస్టు కార్యకలాపాలు ఊపందుకున్నట్టు తెలిసింది. మండలంలోని జెర్రిగొందికి చెందిన తొమ్మిది మంది మావోయిస్టు మిలీషియా సభ్యులు గత నెలలో నర్సీపట్నం ఏఎస్పీ ఎదుట స్వచ్ఛంధంగా లంగిపోయిన విషయం తెలిసిందే. దీంతో ఆరా తీసేందుకు ఇటీవల మావోయిస్టులు ఈ ప్రాంతానికి వచ్చినట్టుగా పోలీసు వర్గాలకు సమాచారం అందింది. అగ్రనేతలు నవీన్, బంగారాజులో కూడిన సుమారు 20 మంది సాయిధ మావోయిస్టులు తూర్పుగోదావరి జిల్లా సరిహద్దు మండల అటవీ ప్రాంతమైన పుట్టకోట, మందపల్లి, జెర్రిగొంది ప్రాంతాల్లో సంచరిస్తూ సమావేశాలు నిర్వహిస్తున్నట్టు విశ్వసనీయ సమాచారం. దీంతో యు.చీడిపాలెం శివారు పలకజీడి సంతలో పోలీసులు నిఘా పెట్టి ఆరా తీస్తున్నట్లు తెలిసింది. అలాగే పోలీసు ఉన్నతాధికారులు కూడా అప్రమత్తమైనట్టు సమాచారం.

# విద్యార్థులకు షూస్ పంపిణీ

భీమునిపట్నం : భీమిలిలో గల మోడల్ స్కూల్‌లో ఏడవ తరగతి, ఎనిమిదో తరగతి విద్యార్థులకు మేజిక్ బస్సు స్టాఫ్ వారి ఆధ్వర్యంలో షుస్ భీమిలి జోన్ టి.డి.పి.అద్యక్షులు గంటా నూకరాజు, చేతులు మీదుగా పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్.ఎం.శ్రీనివాసరావు,మేజిక్ బస్సు టీం ఎం.ఓ. సంతోష్, శారద, ఉష, రమేష్, గోపి టి.డి..పి.నాయకులు గిడుతూరి శ్రీనివాసరావు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# తాడి తరలింపు పదినెలలు లోపే

## స్థానిక శాసనసభ్యులు బండారు



పరవాడ : మండలం లోని పార్మాసిటి అనుకొని ఉన్న తాడి గ్రామాన్ని పెదముసిడివాడ తరలింపు పదినెలలోపు పూర్తి అవుతుందని పెందుర్తి ఎమ్మెల్యే బండారు సత్యనారయణ మూర్తి అన్నారు. శనివారం తాడి కోలనీ ఎపిఐసి వారు ఎర్పాటు చేసిన గ్రామసభలో ఎమ్మెల్యే ముఖ్య అతిదిగా పాల్గని మాట్లాడుతూ ఎపిఐసి వారు నియమాలు ప్రకారం పెద్ద కుటుంబమునకు 5సెంట్లు, మేజర్ సన్స్,పెళ్ళి కాని ఆడపిల్లలకు, 3సెంట్లు, తరలింపు చార్జీలు మూడువేలు,అర్హులైనవారందరికి ఎన్టీఆర్ గృహ నిర్మాణ పధకం చేయడం జరుతుందని, 16/06/2016 నాటికి గ్రామ నివాసైండాలన్నారు. దీనికి నిర్వాసితులందరు అంగీ కారం తెలిపితే ప్రభుత్వానికి నివేదిక అందజేస్తామన్నారు. ఈ సభలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ పుష్ప మణి, ఎంపిపి మాసవరపు అప్పల నాయుడు,జెడ్పీటీసీ పైల జగన్నాధరావు, ఇన్ చార్జి తహశీల్దార్ శ్యామ్ కుమార్ ,మాజీఎంపిపి నీలబాబు మాజీ సర్పంచ్ బొడ్డిపల్లి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# 3 వార్డు సంకల్ప భార్గవి సేవా సంఘం ఏర్పాటు



నర్సీపట్నం : నర్సీపట్నం మున్సిపాలిటీలోని మూడవ వార్డులో సంకల్ప భార్గవి సేవ సంఘం నూతనంగా ఏర్పాటైంది. ఈ సందర్భంగా ఎస్‌విడిఎస్ సంస్థ సమన్వయకర్త వి.కృష్ణ మాట్లాడుతూ ఈ సంఘం ద్వారా వార్డు పరిశుభ్రంగా ఉంచేందుకు, ప్రతీ ఇంటి వద్ద తడి చెత్త పొడి చెత్త వేరు చేసి మున్సిపల్ సిబ్బందికి ఇచ్చే విధంగా అవగాహన కల్పించడం, ప్రభుత్వ పథకాల సమాచారం తెలుసుకొని ప్రజలకు తెలియపర్చడం, నైపుణ్య అభివృద్ధి కార్యక్రమం ద్వారా యువతీ, యువకులకు శిక్షణ ఇప్పించి వారికి ఉద్యోగ, ఉపాధి అవకావాలు కల్పించడం, ప్రతీ ఒక్కరు మొక్కలు నాటేలా అవగాహన, ఆహార వ్యర్థాల నియంత్రణపై అవగాహన, వర్షపు నీటి వినియోగం, ఇంకుడు గుంతలు తవ్వకంపై అవగాహన, పురసేవ యాప్, వెబ్‌సైట్ వెబ్ పార్టల్‌ను ప్రజలకు అందుబాటులోకి తేవడం పట్టణ పౌర అవసరాలు తీర్చే వేదికగా అభివృద్ధి చేయడమే సంఘం ముఖ్య ఉద్దేశ్యమన్నారు. ఈ కార్యక్రమంలో 3వ వార్డు కౌన్సిలర్ మామిడి అరుణకుమారి పాల్గొన్నారు.

# నేటి నుంచి మైహోమ్ వెంకన్న బ్రహోత్సవాలు

యలమంచిలి రూరల్ : బయ్యవరం పంచాయతీ ములకలాపల్లి గ్రామంలోని గల మైహోమ్ సిమెంట్ ఫ్యాక్టరీ శ్రీనగర్ కాలనీలో ఉన్న వేంకటేశ్వరస్వామి ఆలయంలో ఆదివారం నుంచి జరగనున్న బ్రహోత్సవాలకు ఏర్పాట్లు చురుగ్గా జరుగుతున్నాయి. ఎనిమిది నుంచి 11వ తేదీ వరకు నాలుగు రోజుల పాటు ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తామని ఫ్యాక్టరీ ఏవిపి(వర్క్స్) విహెచ్.చౌదరి చెప్పారను.

బ్రహ్మోత్సవాలకు ముఖ్య అతిధిగా త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చినజీయర్ స్వామి హాజరవుతారని తెలిపారు. భక్తుల సౌకర్యార్థం ఆలయం ఆవరణలో తాటాకులతో పందిళ్లు వేశామన్నారు.

10వ తేదీన వేంకటేశ్వరస్వామి కల్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా జరుగుతుందని, ఆలయానికి రంగులు వేసి విద్యుత్ దీపాలను అలంకరించారని చెప్పారు.

ఫ్యాక్టరీ చైర్మన్‌తో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, చుట్టుపక్కల గ్రామాలకు చెందిన భక్తులు హాజరవుతారని ఆయన చెప్పారు.

# 14న అంబేద్కర్ జయంతి

రోలుగుంట : ఈ నెల 14న అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని తహసీల్దార్ కార్యాలయం సమీపంలో ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద జయంతి వేడుకలు నిర్వహించనున్నట్టు డిహెచ్‌పిఎస్ మండల అధ్యక్షులు బత్తిన జగదీష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి నాయకులు, అభిమానులు, ప్రజాప్రతినిధులు అధిక సంఖ్యలో హాజరు కావాలన్నారు.

# కోళ్లఫారం పెంపకంద్వారా ప్రభుత్వం ఆదుకోవాలి



రావికమతం : కొత్తకోట గ్రామంలో ఎస్సీ కోళ్లఫారం లబ్ధిదారులు 20 మందికి రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ కింద నిధులు గానీ, రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ నిధుల నుండి కోళ్ల ఫారం పెంపునకు ప్రారంభించి కోళ్ల పెంపకము చేసుకొనుటకు ప్రభుత్వం సహాయం అందించి 20 మంది దళిత కుటుంబాల వారికి జీవనాధారం ఉపాధి కల్పించాలని అంబేద్కర్ యువతజ నంఘం, ఎస్సీకోళ్లఫారం 20 మంది లబ్ధిదారులు ఎంపిపి దంగేటి రామకృష్ణ, సర్పంచ్ కోటా నీలవేణిలకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోళ్లఫారం దళితుల కోసం భూమి షెడ్యూల్ భూస్థాపితం చేసి 20 మంది కోళ్లఫారం ఎస్సీ లబ్ధిదారులకు పంపిణీ చేసి పట్టాలు మంజూరు చేసి భూమి ఉమ్మడి వ్యవసాయం చేసుకొని పంటలు పండించుకొని జీవిస్తామన్నారు. రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ భూమి కొనుగోలు పథకంలో భాగంగా మాకు భూమి ఇచ్చి మంజూరు చేసి అప్ప గించాలని దళితులకు జీవనాధారం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం గౌరవ అధ్య క్షులు ఎం.రాజు, పూడి అప్పారావు, పి.మరిడియ్య, రాజారావు, అర్జునరావు పాల్గొన్నారు.

# మెరిట్ విద్యార్థులకు ఎన్టీపీసీ చేయూత

## ముఖ్య అతిధిగా పాల్గొన్న ఎఅర్ మైతి




పరవాడ: పరవాడ మండలము, పెదగంట్యాడ మండలానికి సంబంధించి నూట డబ్భైమూడు మెరిట్ విద్యార్దులుకు స్కాలర్ షిఫ్‌లు ఎన్‌టిపిసి సియస్ అర్ నిధుల్లో బాగంగా శనివారము పంపిణ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రూపు జనరల్ మేనజర్ ఎ.మైతి పోల్గొని వాళ్ళు చేతులు మీదుగా పంపిణీ చేశారు. నూట డభైమూడు విద్యార్దులుకు నాలుగు లక్షల ముఫై ఎనిమిది వేలు రూపాయలు పంపిణీ చేశారు. ఫస్ట్ వచ్చిన విద్యా ర్ధికి నాలుగువేలు, సెకండ్ వచ్చిన విద్యార్ధికి మూడువేలు, తృతీయ వచ్చిన విద్యార్ధికి రెండు వేలురూపాయలు చొప్పున పంపిణీ చేసారు. ఈసందర్భంగా వాళ్ళు మాట్లాడుతూ మెరిట్ విద్యార్దులుకు అండగా ఎల్లప్పుడూ ఎన్టీపిసి చేయూతను అందిస్తుంది అని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో ఎ.సి.సాహు జిఎమ్ (ఒఅండ్ అమ్),శివప్రసాద్ హెచ్ అర్ ఎజిఎమ్, సి.రాంబాబు డిజిఎమ్ (సియస్అర్) తదితరులు పాల్గొన్నారు.

# నేడు అభిమానలతో పరుచూరి ఆత్మీయ కలయిక



కశింకోట : కశింకోట మండలంలోని బయ్యవరం సమీపంలో ఉన్న ప్రమీణ దేవి గార్డెన్‌లో పరుచూరి భాస్కరరావు తన అభిమానులతో ఆత్మీయ సమావేశం నిర్వహించడం జరుగుతుందని, పరుచూరి యువసేన ప్రతినిధులు తెలిపారు.

ఆదివారం ఉదయం 10 గంటల నుండి ఈ సమావేశం జరుగుతుందన్నారు.

నియోజకవర్గంలో యువసేన అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

# వైసీపీ రిలే నిరాహారదీక్షలు



నర్సీపట్నం : నర్సీపట్నం నియోజకవర్గంలో ప్రత్యేక హోదా పోరు ఉదృతం అవుతోంది. హోదా కోసం పదవులను తృణప్రాయంగా వదులుకొని, ఆమరణ దీక్షలకు దిగిన వైసిపి పార్లమెంట్ సభ్యులకు మద్దతుగా వైసిపి నియోజకవర్గ సమన్వయకర్త పెట్ల ఉమాశంకరగణేష్ ఆధ్వర్యంలో నర్సీపట్నం ఆర్డీవో కార్యాలయం ఆవరణలో రిలే నిరాహారదీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా గణేష్ మాట్లాడుతూ ప్రత్యేక హోదా కోసం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పోరాటం ఉదృతం చేస్తుందన్నారు. జగన్‌మోహనరెడ్డి హోదా కోసం పోరాటం చేస్తున్నారన్నారు. ఈ సందర్భంగా నర్సీపట్నంలో చేస్తున్న దీక్షలను వైసిపి అనకాపల్లి పార్లమెంట్ సమన్వయకర్త కళ్యాణి, న్యాయవాదులు దీక్షకు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం వైసిపి మున్సిపాలిటీ అధ్యక్షులు కోనేటి రామకృష్ణ, వైసిపి నియోజకవర్గ నాయకులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీ శివాంజనేయ స్వామి

## 14వ వార్షికోత్సవం



స్వామి వారికి ప్రత్యేక పూజలు జరిపిన ఎస్ఐ ప్రభాకరరెడ్డి, అప్పలరాజు

సబ్బవరం: మండలంలోని సబ్బవరం మేజర్ పంచాయితీలోని సాయినగరం కాలనీలో శ్రీ శివాంజనేయస్వామి 14వ వార్షికోత్సవ మహోత్సవం శనివారం అంగరంగ వైభవంగా జరిగింది. శనివారం ఉదయం 6 గంటల నుండి స్వామి వారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, తమల పాకులతో సింధూర పూజలు నిర్వహించారు. సబ్బవరం ఎస్ఐ ప్రభాకరరెడ్డి, ఆలయం ధర్మకర్త మైచర్ల అప్పలరాజు, స్వామి వారికి ప్రత్యేక పూజలు చేసి దర్శించుకున్నారు. మరియు భక్తులు అత్యధిక సంఖ్యలో స్వామిని దర్శించుకున్నారు.

అనంతరం మధ్యాహ్నం 12 గంటలకు భారీ అన్న సమారాధన జరిగింది. సాయంత్రం 5 గంటలకు చిటెకల భజనలు, తప్పెటగుళ్ళు, చిడతలు, భారీ మందుగుండు కాల్చడంతో శివాంజనేయస్వామి వార్షికోత్సవం అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ వార్షికోత్సవంలో భాగంగా వాలీబాల్ టోర్నమెంట్, కుర్చీల పోటీలు నిర్వహించారు. పోటీల్లో గెలుపొందిన వాలీబాల్ విజేతలకు ప్రధమ బహుమతి రూ.6,000లు, ద్వితీయ బహుమతి రూ.4,000, మూడవ బహుమతి రూ.3,000లు మరియు కుర్చీల పోటీల్లో గెలుపొందిన విజేత లకు కాంప్లిమెంటరీ బహుమతులు సాయినగర్ ఉత్సవ కమిటీ, మైచర్ల అప్పలరాజు, ఎం.అక్కు బాబు, కర్రిబాబు, యర్రంశెట్టి రాము చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. అనం తరం బాల నాగమ్మ బుర్రకథ ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో సాయినగర్ ఉత్సవ కమిటీ నిర్వాహకులు టి.శేఖర్, టి.దుర్గ, గ్రామపెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# యుపి స్కూల్ వార్షికోత్సవం



భీమునిపట్నం : భీమిలి మండలం మూల కుద్దు లో ఉన్న యు.పి స్కూల్ వార్షి కోత్సవం శనివారం జరిగింది. ఈ కార్యక్రమానికి భీమిలి ఎంపిపి యరబాల కృష్ణవేణి ముఖ్య అతిధిగా విచ్చేశారు.ఈ సందర్భంగా ఆమె విద్యార్థిని, విద్యార్థులు గురించి మాట్లాడుతూ విద్యా ర్థులు చదువులోనే కాదు ఆటల్లోను ముందు ఉండాలని అన్నారు. ప్రైవేటు స్కూల్‌కు మించి ఇక్కడ చదువులో విద్యార్థులు ముందు ఉంటున్నామని తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ లక్ష్మి, మూలకుద్దు సర్పంచ్ బంగారు తల్లి, ఉపాధ్యాయులు తది తరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక హెూదా ఇచ్చే వరకు ఆందోళన

## గుడివాడ అమర్ పిలుపు



అనకాపల్లి : వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రత్యేక హెూదా ఇచ్చేవరకు ఆందోళన కొనసాగిస్తుందని అనకాపల్లి పార్లమెంట్ నియోజకవర్గ కన్వినర్ గుడివాడ అమర్ అన్నారు. హెూదా కోసం రాజీనామా చేసిన ఎంపీలకు సంఘీభావంగా నెహ్రు చౌక్‌లో ఆందోళన జరిగింది. ఈ కార్య క్రమా నికి ముఖ్య అతిథిగా హాజరైన అమర్ మాట్లా డుతూ కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి తీవ్ర అన్యాయం చేసిందన్నారు. తెలుగుదేశం పార్టీ కూడా ఇప్పటికీ వంత పాడడం వలనే, ఈ పరిస్థితి దాపరించిందన్నారు. ఇప్పటికైనా బిజేపి ప్రభుత్వం ఆంధ్రాకు న్యాయం చేయాలన్నారు. జగన్మో హన్‌రెడ్డి పిలుపుమేరకు ఆందోళన మరింత ఉదృ తం చేస్తామని అమర్ హెచ్చరించారు.దిలిప్ కుమార్ మళ్ల బుల్లి బాబు, చీకటి రాజు, గొర్లి సూరిబాబు, జాజుల రమేష్, ఆళ్ల నాగేశ్వరరావు, మామిడి నూక రాజు, తదితరులు ప్రసంగించారు. పెద్ద ఎత్తున కార్యకర్తలు, పాల్గొన్నారు.

# భారత్ ఖాతాలో మరో పసిడి

## భారత్‌కు 4 స్వర్ణం, 1 కాంస్యం, 1 రజతం

గోల్డ్‌కోస్ట్ : కామన్వెల్త్ గేమ్స్‌లో భారత్ మరో స్వర్ణం సాధించింది. పురుషుల వెయిట్ లిఫ్టింగ్ 85 కేజీల విభాగంలో వెంకట్ రాహుల్ రాగల స్వర్ణం సాధించాడు. స్నాచ్, క్లీన్ అండ్ జర్క్ ల్లో భాగంగా మొత్తం 338 కేజీలను ఎత్తిన వెంకట్ రాహుల్ పసిడిని తన ఖాతాలో వేసుకున్నాడు. దీంతో భారత్ స్వర్ణాల సంఖ్య నాలుగుకు చేరింది. అయితే ఈ నాలుగు బంగారు పతకాలు వెయిట్ లిఫ్టింగ్‌లో రావడం విశేషమైతే ఇప్పటి వరకు ఈ టోర్నీలో భారత్‌కు వచ్చిన ఆరు పతకాలు కూడా వెయిలిఫ్టింగ్‌లోనే రావడం మరో విశేషం.

తొలి రోజు మహిళల 48 కేజీల వెయిట్‌లిఫ్టింగ్ విభాగంలో మీరాబాయి చాను , రెండో రోజు 48 కేజీల విభాగంలో సంజిత చాను, శనివారం 77 కేజీల విభాగం పోటీల్లో సతీశ్ కుమార్ శివలింగంతో పాటు వెంకట్ రాహుల్‌లు పసిడితో మెరిశారు. ఇక పురుషుల వెయిట్ లిఫ్టింగ్ 56 కేజీల విభాగంలో మొదటి రోజు గురురాజా రజతం సాధించి శుభారంభం అందించగా, రెండో రోజు శుక్రవారం 69 కేజీల విభాగంలో 18 ఏళ్ల దీపక్ లాథర్ కాంస్యం సాధించడంతో భారత్‌కు మొత్తం ఆరు పతకాలు సొంతమయ్యాయి.

# కామన్వెల్త్‌లో భారత్ హాకీ పోరు



## డ్రాతో మొదలు

గోల్డ్‌కోస్ట్: ఆస్ట్రేలియాలోని గోల్డ్‌కోస్ట్ వేదికగా జరుగుతున్న 2018 కామన్వెల్త్ గేమ్స్‌లో భారత హాకీ జట్టు డ్రాతో పోరాటాన్ని మొదలెట్టింది. పాకిస్థాన్‌తో శనివారం జరిగిన మ్యాచ్‌ను అద్భుతంగా ఆరంభించిన భారత్.. చివర్లో తడబడి 2-2తో డ్రా చేసుకుంది. ఆట 19వ నిమిషంలోనే 2-0తో ఆధిక్యంలో నిలిచిన భారత్ ఆ తర్వాత పట్టు సడలించింది. దీంతో.. చివరి 20 నిమిషాల వ్యవధిలో రెండు గోల్స్ చేసిన పాకిస్థాన్ మ్యాచ్‌ని డ్రాగా ముగించింది.

భారత మహిళల హాకీ జట్టు శుక్రవారం 4-1 తేడాతో మలేసియాని ఓడించి అద్భుతమైన ఆటతీరుని కనబర్చిన నేపథ్యంలో.. భారీ అంచనాల మధ్య భారత్ పురుషుల జట్టు తొలి పోరుకి సిద్ధమైంది. ఈ అంచనాలను అందుకుంటూ ఆట 13వ నిమిషంలోనే దిల్‌ప్రీత్ సింగ్ గోల్ చేసి భారత్‌కి 1-0తో ఆధిక్యర్లో నిలపగా.. హర్మన్‌ప్రీత్ సింగ్ 19వ నిమిషంలో మరో గోల్‌తో భారత్ ఆధిక్యాన్ని రెట్టింపు చేశాడు. ఆ తర్వాత.. భారత్ ఆట రక్షణాత్మక ధోరణిలో సాగింది. దీంతో పాకిస్థాన్ జట్టు పదేపదే.. భారత్ గోల్‌పోస్టుపై దాడి చేసింది. ఈ క్రమంలోనే 38వ నిమిషంలో ఇర్ఫాన్ గోల్ చేసి భారత్ ఆధిక్యాన్ని 2-1కి తగ్గించగా.. ఆట ముగుస్తుందన్న దశలో (59వ నిమిషం) అలీ ముబారక్ గోల్‌తో మ్యాచ్‌ని డ్రాగా ముగించాడు.

## పెళ్లిళ్లు.. పేరంటాలు.. పండుగలు.. విశేషం ఏదైనా

# ఎస్ఆర్ షాపింగ్‌మాల్ ప్రధానం

**పునః ప్రారంభమైన ఎస్ ఆర్ షాపింగ్ మాల్ -- జ్యోతిప్రజ్వలన చేసిన సినీనటి లావణ్య త్రిపాఠి**
**షాపింగ్‌మాల్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే పీలా**





అనకాపల్లి : పట్టణంలో ఎస్ఆర్ షాపంగ్ మాల్‌ను ప్రముఖ సినీ నటి కుమారి లావణ్య త్రిపాటి శనివారం పునం ప్రారంభించారు. పది సంవత్సరాలుగా వస్త్ర ప్రపంచంలో నాణ్యమైన వస్త్రాలు, ఆకర్షణీయమైన వెరైటీలతో ప్రజల మన్ననలు పొందిన ఎస్ఆర్ షాపింగ్ మాల్ పునం ప్రారంభోత్సవంలో పాల్గొనడం ఎంతో ఆనందదాయకంగా ఉందని సినీ నటి లావణ్య త్రిపాటి అన్నారు. ముఖ్య అతిధిగా హాజరైన ఎమ్మెల్యే పీలా గోవిందసత్యనారాయణ రిబ్బన్ కట్ చేసి షాపును ప్రారంభించారు. సిని హిరోయిన్ లావణ్య త్రిపాటి జ్యోతి ప్రజ్వలన చేసి షాపులో ఉన్న పలు రకాల వస్త్రాలను పరిశీలించి ఆనందం వ్యక్తం చేసారు. అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎస్ ఆర్ షాపింగ్ మాల్‌లో వస్త్రాలు చాలా చూడ చక్కని సరికొత్త డిజైన్లుతో ఉన్నాయని తనకు షాపింగ్ చేయడం ఎంతో ఇష్టమని అన్నారు. సినిమా షూటింగ్ జరుగుతున్నప్పుడు కూడా షాపింగ్ చేస్తూ రకరకాల డిజైన్లు వస్త్రాలను కొనుగోలు చేసేదానినని అన్నారు. తను ఉత్తరప్రదేశ్ రాష్ట్రం అయోధ్యలో పుట్టానని, సుమారు 15 వరకు తెలుగు సినిమాలు, తమిళంలో రెండు సినిమాలు నటించానన్నారు. తెలుగులో సోగ్గాడే చిన్నినాయన సినిమాను ప్రజలు ఎంతో ఆదారాభిమానాలతో ఆదరించారని అన్నారు. తన తొలి సినిమా అందాల రాక్షసి అని, మళయాలం, బెంగాల్, తెలుగులో భాషలు చాలా ఇష్టపడతానని అన్నారు. ఎస్ఆర్ షాపింగ్ అధినేత గోపీ రెడ్డి మాట్లాడుతూ ఉత్తరాంధ్రాల ఆరు షాపింగ్‌మాల్‌ను ప్రారంభించామని, త్వరలో మరో రెండు షాపింగ్‌మాల్‌ను ప్రారంభిస్తామని అన్నారు. పెళ్లిళ్ల సీజన్‌లో ఏడు రోజులు వరకు తగ్గింపు ధరలకే వస్త్రాలు అమ్మబడునని, ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఎస్ఆర్‌షాపింగ్ మాల్‌లో అభిరుచులకు తగిన వస్త్రాలు ప్రత్యక్షంగా మిల్లులు, ఉత్పత్తిదారుల నుండి కొనుగోలు చేయడం వలన తగ్గింపు ధరలలో వస్త్రాలను అందజేస్తున్నారన్నారు. పెళ్లిళ్ల పేరంటాలు పండుగలు వేడుకలు సందర్భానికి అనువైన వస్త్రాలు తక్కువ ధరలో లభిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో ప్రసాద్ రెడ్డి, రమణారెడ్డి, కేశవరెడ్డి, కుటుంబ సభ్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.











# ప్రత్యేక హెూదా సాధించి తీరుతాం

## నగరంలో వివిధ ప్రాంతాలలో నిరాహార దీక్షలు

విశాఖపట్నం: రాష్ట్ర విభజన సమయంలో ప్రధాని మోదీ ఇచ్చిన హామీ మేరకు ప్రత్యేక హెూదాను మేము సాధించి తీరుతామని నగరంలో వైకాపా నేతలు, అభిమానులు ప్రతిజ్ఞ చేస్తూ వివిధ ప్రాంతాలలో నిరసన దీక్షలు చేపట్టారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న తెలుగుదేశం పార్టీ కేంద్రంలో బిజెపితో పొత్తు కలుపుకుని నాలుగు సంవత్సరాలుగా కలిసి మెలిసి ఇప్పుడు హెూదా గుర్తుకొచ్చిందేమో! ఏమో! ఢిల్లీ పరుగులు పెట్టి అఖిలపక్షంతో సమావేశాలు నిర్వహిస్తూ బూటకపు నాటకాలు ఆడుతున్నారని వైకాపా నేతలు విమర్శించారు. అవిశ్వాస తీర్మానం ప్రవేశపెడితే చర్చ చేపట్టకుండా పార్లమెంటు సమావేశాలలో వాయిదాలు వేసుకొస్తూ పుణ్యకాలం కాస్త గట్టెంకించేశారు. ఈ విషయంపై నిరసన తెలుపుతూ ఇసుకతోట, గురుద్వార్ జంక్షన్, జివిఎంసి ఎదురుగా గాంధీ విగ్రహం వద్ద నిరసన శిబిరాలు చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రానికి ప్రత్యేక హెూదా కోసం పోరాడుతున్న వైకాపా నినాదాలతో ఏ ఒక్క పార్టీ కలిసి వచ్చినా తాము స్వాగతిస్తామని అన్నారు. జగన్ పిలుపు మేరకు రాష్ట్రంలో అన్ని జిల్లాలలో వైకాపా నేతలు వివిధ సంఘాల ఆద్వర్యంలో ఈ ప్రత్యేక నిరసన శిబిరాలు నిర్వహించడం జరుగుతున్నదని అన్నారు. ప్రత్యేక హెూదా ఆంధ్ర రాష్ట్రానికి కల్పించాలని, విభజన సమయంలో ఇచ్చిన హామీలన్నీ కేంద్ర ప్రభుత్వం నెరవేర్చాలని, విశాఖ రైల్వే జోన్ ప్రకటించాలని తదితర డిమాండ్లతో ప్ల కార్డులతో నగరంలోని పలు ప్రాంతాలలో నిర్వహించిన శిబిరాలలో నినదించారు. ఈ సందర్భంగా వైకాపా నేతలు మళ్ల విజయప్రసాద్, తైనాల విజయకుమార్, సత్తి రామకృష్ణా రెడ్డి, పసుపులేటి ఉషాకిరణ్, కోలా గురువురు, జాన్ వెస్లీ తదితరులు పాల్గొని ప్రసంగించారు. ఈ శిబిరాలలో వంశీ కృష్ణ శ్రీనివాస్, కొయ్య ప్రసాద రెడ్డి, బోని శివరామకృష్ణ, బొడ్డేటి నాగు, ఎం.డి. షరీఫ్, బర్కత్ అలీ, గరికిన గౌరి, సూర్యారావు, హేమంత్ కుమార్, రత్నాకర్, రమణి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.



ఏపీ రాష్ట్రానికి ప్రత్యేక హోదా కోసం వైకాపా ఎంపీలు చేసిన రాజీనామాలు మారియు ఆమరణ నిరాహార దీక్షకు మద్దతుగా విశాఖ పశ్చిమ నియోజకవర్గం ఎన్ఎడి కూడలిలో పన్నెండు వార్డుల అధ్యక్షులు, కార్యకర్తలు ముఖ్య నాయకులతో కలిసి రిలే నిరాహార దీక్ష చేపట్టిన విశాఖ నగర వైకాపా అధ్యక్షుడు డాక్టర్ మళ్ళ విజయ ప్రసాద్, మాజీ ఎమ్మెల్యే విశాఖ పశ్చిమ నియోజకవర్గ సమన్వయకర్త . కార్యక్రమానికి ముందుగా డా .బి ఆర్ అంబేద్కర్ , డా. వైఎస్ఆర్ విగ్రహాలకు పూల మాలలు వేసి నివాళులర్పించారు.



# సేవా భావంతో పాఠశాలలు నడిపితే సంతృప్తి

భీమునిపట్నం: పాఠశాలల్లో విద్యార్థులను చదువు తో పాటు,సంస్కారవంతులుగా తీర్చి దిద్దే బాధ్యత ఉపాధ్యాయులుదేననీ రాష్ట్ర మంత్రి గంటా శ్రీనివాసరావు అన్నారు. ప్రకృతి పబ్లిక్ స్కూల్ (గతంలో చిట్టి చిట్టి స్కూల్) లో నిర్వహించిన వార్షికోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల లో విద్యార్థులకు నాణ్యమైన విద్యనే కాకుండా వారికి సంస్కారం నేర్పాలని తెలిపారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన సినీ నటుడు శ్రీకాంత్ మాట్లాడుతూ విద్యార్థులు వారికి ఇష్టమైన రంగంలో స్థిరపడాలని చెప్పారు.అనంతరం కరస్పాండెంట్,



వి.శ్రీనివాసరావు ఆద్వర్యం లో విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో డి.ఇ.ఓ లింగేశ్వర రెడ్డి, ఎంపీపీ యరబాల కృష్ణవేణి,అనీల్ ప్రసాద్ , జడ్పీటీసీ సరగడ అప్పారావు, గంటా ప్రతినిది చిక్కాల విజయబాబు, భీమిలి జోన్ టి.డి.పి. అద్యక్షులు గంటా. నూకరాజు తదితరులు పాల్గొన్నారు.






VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 Phone : 2564353, Fax : 0891-2569004 e-mail: vijayabhanudaily@gmail.com